నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY
రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



మంగళవారం 13-08-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 113 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-10

# రోహౌజ్‌లు కూల్చగలరా!

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive

## వారి మెడబట్టి గెంటగలరా! సీఎం వచ్చేలోపు పూర్తి చేసుకోండి!?



గతంలో ఈ అక్రమ కట్టాడాలను కూల్చాలని ఇచ్చిన ఉత్తర్వులు




### రోహౌజ్‌ల స్థానంలో అపార్టుమెంట్లు కడితే మూడు వేల మందికి నివాసం.

- అసలు రోహౌజ్‌ల నిర్మాణమే నేరం!
- రోహౌజ్‌లకు స్థలాల కేటాయింపులే అక్రమం!
- 250 మంది సినీ గద్దలకు 14 ఎకరాలు కేటాయింపు దుర్మార్గం.
- గత పాలకులకు, హామీ ఇచ్చిన పాలకులకు తేడా కనిపించడం లేదంటున్నారు.
- సీఎం. స్పందించి కార్మికులకు న్యాయం జరిగితేనే ప్రజా పాలనకు పేరు.
- చిత్రపురిలో 1536 ఎస్ఎఫ్‌టికి మించి ఇల్లు నిర్మించవద్దు!
- అపార్టుమెంట్ల నిర్మాణాలు తప్ప ప్రత్యేకంగా ఇండ్ల నిర్మాణానికి ఆస్కారమే లేదు!







- కార్మికుల కలను తుంచి పెద్ద వాళ్ల దూరి ఆవాసం.
- నాకు రెండు కావాలని ఓ మంత్రి అన్నట్లు వార్తలొచ్చాయి?
- మంత్రి అండతోనే నిర్మాణాలు పూర్తి చేస్తున్నట్లు వినిపిస్తున్న విమర్శలు.
- కార్మికులకు న్యాయం చేయాల్సిన మంత్రే సినీ పెద్దలకు కొమ్ము కాయడం విడ్డూరం!

ఆ మంత్రి స్పందించిన సందర్భం లేదు.

- సీఎం హామీ బేఖాతరు చేస్తున్న అధికార గణం.
- రోహౌజ్‌ల యాజమానులకు అధికారుల బాసట.
- కోట్లు చేతులు మారినట్లు వినిపిస్తున్న ఆరోపణ?
- అందుకే అధికారులు దగ్గరుండి అందిస్తున్న సహకారం!
- తప్పు చేస్తున్నామనే భావన లేదు!
- తర్వాత ఇబ్బంది పడతామన్న భయం లేదు.
- లంచాలకు తెగబడి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు.
- పెద్ద వారికి కొమ్ము కాస్తున్నారు.
- అందుకే సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చేలోపు.. హడావుడిగా రోహౌజ్‌ల నిర్మాణం.
- రోహౌజ్‌ల నిర్మాణాలు కొన్ని గతంలో కూల్చేశారు.
- ఇప్పుడు వాటికి మళ్ళీ మరమ్మత్తులు చేస్తున్నారు.
- లక్షలు తీసుకొని అధికారులు సహకరిస్తున్నారు.
- అందరి దగ్గర కలిపి కోట్లు దిగమింగారు.
- అందుకే హడావుడి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు!
- అమెరికా పర్యాటక ముగించుకొని సీఎం వచ్చే లోపు పూర్తి చేయాలని చూస్తున్నారు.

- కార్మికులకు న్యాయం చేస్తామన్నది కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో అంశం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఇచ్చిన వాగ్దానం.
- ఓట్లు వేసి గెలిపించేది పేదలు.
- పాలకుల పంచన చేరి లబ్ధి పొందేది పెద్దలు
- ఎప్పుడైనా,ఎక్కడైనా పేదలే సమిదలు.
- జీవితాంతం పేదలకే కష్టాలు.

### అక్రమంగా కట్టిన ఈ రోహౌజ్‌లు కూల్చండి .....సినీ కార్మికులను ఆదుకోండి




పూర్తివార్త 8లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 13-08-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 113 రూ॥ 6.00

## యువత దేశానికి మార్గనిర్దేశకులుగా మారాలి



హైదరాబాద్,నేటిధాత్రి:
అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ ట్విట్టర్లో ట్వీట్ చేశారు. రేపటి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ యువత సన్మార్గంలో పయనిస్తూ దేశానికి మార్గనిర్ధేశకులు కావాలని ఒక సందేశంలో ఆకాంక్షించారు. తెలంగాణ యువత రాణించేలా ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో కార్యాచరణ తీసుకుందని సీఎం తెలిపారు. పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో పాటు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చడం, పెడదారులను నియంత్రిస్తూ క్రీడల పట్ల ఆసక్తి పెంచడం తదితర నిర్ణయాలు అందులో భాగమే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

### అక్కడే జెండా ఎగురవేయనున్న సీఎం రేవంత్

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే(%ఖజ=%) గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు.
సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

### పరేడ్ రిహార్సల్స్..

ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# నిజాలు చెప్పే ధైర్యం కాంగ్రెస్ మంత్రులకు లేదు

## కేసీఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి | కాంగ్రెస్ 7 నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్

### 30 వేల ఉద్యోగాల కథ ఉన్నట్టే.. సీతారామ ప్రాజెక్టు కథ కూడా ఉంది.. కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 30 వేల ఉద్యోగాల కథ ఎట్ల ఉన్నదో.. సీతారామ ప్రాజెక్టు కథ కూడా అట్లనే ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే 90 శాతం పూర్తయింది.. కానీ మేమే ఈ ప్రాజెక్టును పూర్తి చేసినట్లు కాంగ్రెస్ నేతలు కటింగ్ ఇస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.
ఈ ప్రభుత్వంలో మంత్రులు సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం సన్నాహక సమావేశాల పేరు మీద నెత్తిమీద నీళ్లు చల్లుకుంటూ పోటీలు పడుతున్నారు. ఒక మంత్రి మొదటి పంపు హౌజ్ బటన్ నొక్కి నీళ్లు నెత్తిమీద చల్లుకొని భూమికి దండం పెట్టిండు. వెంటనే ఇంకో మంత్రి వెళ్లి తన కంటే ముందు క్రెడిట్ కొట్టేయాలని ట్రాక్టర్ నడుపుతూ వెళ్లి ఇది నేనే చేస్తున్నట్టు నటించారు. నేను కదా నీటి పారుదల మంత్రిని అని చెప్పి.. ఆయన కూడా నిన్న వెళ్లి కట్కా ఒత్తి ఇది నా సొంతమని చెప్పకనే చెప్పారు. ఈ ముగ్గురు మంత్రులు క్రెడిట్‌కు పోయారు. ఇక 15న ముఖ్యమంత్రి వెళ్తారట అని హరీశ్‌రావు విమర్శించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం అపసోపాలు పడుతుంది..

రాష్ట్రంలో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని.. కేసీఆర్ తన ఇష్టమైన ప్రాజెక్టుగా రూపొందించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుపై క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అపసోపాలు పడుతుంది. పదేండ్లలో బీఆర్ఎస్ చేసిన కృషి, సాధించిన గొప్ప విజయాలను తమ విజయాలుగా చెప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఫీట్లు పడుతుంది. ఖమ్మం జిల్లా కరువు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ సంకల్పించారు. పవిత్రమైన ఈ ప్రాజెక్టుకు సాక్షాత్తు సీతారామచంద్రుల పేరే ఉండాలని వారి పేరు నామకరణం చేసి శరవేగంగా పూర్తి చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.



### కాంగ్రెసోళ్లను చూస్తుంటే పక్కా పరాన్నజీవులు అనిపిస్తుంది

సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో అనేక కేసులు వేసి అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా నిర్మించే ప్రయత్నం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ప్రభుత్వం మారడంతో ఆ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశం కాంగ్రెస్ సర్కార్‌కు దక్కింది. రిబ్బన్ కంటిగ్ అవకాశం వచ్చిందని చెప్పి ప్రాజెక్టే తాము కట్టినట్టు కటింగ్ ఇస్తే ప్రజలు నవ్వుకుంటారు. ఇతరుల ఘనత తమ ఘనతగా చెప్పుకునే వారిని పరన్నాజీవులు అంటారు. ఇవాళ కాంగ్రెసోళ్లను చూస్తుంటే పక్కా పరాన్నజీవులు అనిపిస్తుంది. ఒక ప్రాజెక్టు కట్టాలంటే సర్వే, డీపీఆర్, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, నిధులు సమకూర్చాలి.. ఇలా ఎన్నో దశలు పూర్తి కావాలి. ఇవన్నీ పూర్తి కావాలంటే కనీసం కొన్ని సంవత్సరాలు పడుతుంది. మరి ఏడెనిమిది నెలల్లోనే ఇన్ని దశలు దాటి మీరు కట్టేశారా..? డీపీఆర్, సర్వేలు, టెండర్లు, భూసేకరణ, పంపులు, మోటార్లు బిగించి ప్రారంభిస్తున్నారా..? మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

### నిజాలు చెప్పే ధైర్యం కాంగ్రెస్ మంత్రులకు లేదు..

30 వేల ఉద్యోగాల కథ ఎట్ల ఉన్నదో సీతారామ ప్రాజెక్టు కథ కూడా అట్లనే ఉన్నది. బీఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, ఫిజికల్, మెడికల్ టెస్టులు చేసి ఫలితాలు విడుదల చేశాం. ఎన్నికల కోడ్, కోర్టు కేసులు, సాంకేతిక కారణాల వల్ల అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఆగిపోయాయి. కానీ ఇవాళ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చే అవకాశం ఇస్తే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. అయితే సీతారామ ప్రాజెక్టు 90 శాతం బీఆర్ఎస్ చేసిందని నిజాలు చెప్పే ధైర్యం కాంగ్రెస్ మంత్రులకు లేదు. కానీ ఆ ధైర్యం కేసీఆర్‌కు ఉండే. నిండు శాసనసభలో సీఎం హోదాలో కేసీఆర్ మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్‌లు.. రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన వీటన్నింటిని యథావిధిగా కొనసాగిస్తామని ధైర్యంగా చెప్పిండు. సంస్కారం ఉన్న నాయకుడు కాబట్టి కేసీఆర్ బహిరంగంగా ప్రకటించారు. కానీ మీ సంస్కారం ఏంటి.. పాఠ్య పుస్తకాల్లో కేసీఆర్ పేరు, ఫొటో ఉన్నదని చెప్పి పేపర్లు చింపి తమ పేర్లను అతికించుకున్న చరిత్ర రేవంత్ రెడ్డిది. తమ హయాంలో పూర్తి చేసిన పై ఓవర్లను, ప్రాజెక్టులను మాత్రమే ప్రారంభిస్తున్నారు. తమ హయాంలో ఆర్డర్లు ఇచ్చిన బస్సులకు జెండాలు ఊపుతున్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నేతలు కాలం గడుపుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## విద్యార్థుల తల్లిదండ్రులకు గర్భశోకం మిగల్చొద్దు

### కాంగ్రెస్ సర్కారుకు కేటీఆర్ సూచన

సిరిసిల్ల జిల్లా,నేటిధాత్రి:
విద్యార్థుల తల్లిదండ్రులకు గర్భశోఖం మిగల్చొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల మరణాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాజకీయ కోణంలో చూడకుంఅ విద్యార్థులకు మంచి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఇటీవల పెద్దపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుకు గురై మృతి చెందిన విద్యార్థి అనిరుధ్ కుటుంబ సభ్యులను సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిరుధ్ అనే చిన్నారి మరణం ఆ తల్లితండ్రులతో పాటు ప్రతి ఒక్కరిని తీవ్రంగా బాధిస్తోందన్నారు. ఇలాంటి సంఘటనలకు సంబంధించి రాజకీయాలు వద్దని.. మన అందరికీ కుటుంబాలు ఉన్నాయన్నారు.
కుటుంబ సభ్యులను కోల్పోతే ఎంత బాధ ఉంటదో అర్థం చేసుకోగలమన్నారు. ఈ 8 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారన్నారు. కొందరు విషాహారం తిని, మరికొందరు పాముకాట్ల కారణంగా, ఇంకొందరు విద్యార్థులు అనుమానాస్పదంగా చనిపోవటం బాధాకరమన్నారు. 500 వందల పిల్లలు విషాహారం తిని హాస్పిటల్‌లో జాయిన్ అయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. పిల్లలు బాగుండాలి, వారు ప్రపంచంతో పోటీపడే విధంగా చదువుకోవాలని మనం వెయ్యికిపైగా గురుకులాలు పెట్టుకున్నామన్నారు. వాటిని ఇంటర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలుగా కూడా అప్‌గ్రేడ్ చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం సంక్షేమ పాఠశాలు, సంక్షేమ వసతుల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే తల్లితండ్రి మాదిరిగా బాధ్యత తీసుకోవాలన్నారు.
ఈ విషయంలో రాజకీయం వద్దు.. చనిపోయిన 36 మంది విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు.
ప్రభుత్వానికి సూచనలు చేసే మంచి ఉద్దేశంతోనే ఈ పని చేస్తున్నామని.. దీన్ని రాజకీయంగా భావించవద్దన్నారు. పిల్లలకు పెట్టే ఆహారం విషయంలో ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరముందన్నారు. గతంలో మేము బాసరలో విద్యార్థులకు ఆహారం విషయంలో భరోసా ఇచ్చామని.. కలెక్టర్లు, అధికారులు సంక్షేమ హాస్టల్స్ సర్‌ప్రైజ్ విజిట్ చేసి ఆహార నాణ్యత ఎలా ఉందో పరిశీలించాలన్నారు. ప్రతి పాఠశాల ఆవరణలను శుభ్రం చేయించాలని.. ఈ పిల్లలు మన పిల్లలు.. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న ఆరున్నర లక్షల మంది పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రులని తెలిపారు. ప్రభుత్వం ఈ బాధాకరమైన పరిస్థితిని అర్థం చేసుకోని మంచి చేయాలని కోరుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.



## గొలుసుకట్టు చెరువులకు రక్షణ

- నాలాల ఆక్రమణల తొలగింపు
- చెరువు అడుగుల్లో భూములు కొనొద్దు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,నేటిధాత్రి:
చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయని చెప్పారు. నగరంలోని చెరువులను హైడ్రా ప్రధానంగా తీసుకుంటుందన్నారు. ఎన్ఆర్ఎస్సీ నివేదిక ప్రకారం 44 ఏండ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయని వెల్లడించారు. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు.
చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామన్నారు. చెరువుల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందన్ని తెలిపారు. త్వరలో హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూరుస్తుంద, ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుందన్నారు. 2500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధి ఉందని తెలిపారు. ప్రజల నుంచి తమకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు.
దశలవారీగా హైడ్రా పనిచేస్తుందన్నారు. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే అని వివరించారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందన్నారు. మూడో దశలో చెరువుల పూడిక తీసి వాననీటిని మళ్లించి పునర్జీవనం కల్పిస్తామన్నారు. గొలుసుకట్టు చెరువులన్నింటిని పునరుద్ధరిస్తామని చెప్పారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని తెలిపారు. అవకాశవాదం వల్ల గొలుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని వెల్లడించారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామన్నారు. పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామన్నారు. పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలకు సహకరిస్తున్నామని తెలిపారు. బస్తీ వాసులు మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలన్నారు. నందగిరి హిల్స్ సొసైటీతో తమకు ఎలాంటి ఒప్పందం లేదన్నారు. చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని తెలిపారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో మెరుగైన ఫలితాలు చూస్తారని వెల్లడించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామన్నారు.

## సుప్రీంలో కవితకు దక్కని ఊరట



- మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ
- ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ
- విచారణ ఆగస్ట్ 20కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుఫున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.
ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

## రాష్ట్రంలో విద్యుత్ కోతలు

- పులికల్ దళితవాడే ఇందుకు నిదర్శనం
- డిప్యూటీ సీఎం గారూ జర చూడండి
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో అయితే రోజుల తరబడి కరెంట్ ఉండడం లేదు. తెలంగాణలో కరెంట్ కోతల్లేవని, అన్ని రంగాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే కరెంట్ కోతలపై ప్రభుత్వం అబద్దాలాడుతోంది అనడానికి ఈ ఘటనే నిదర్శనం అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం పులికల్ గ్రామంలోని దళిత వాడలో గత వారం రోజులుగా కరెంట్ లేదు. దళిత కుటుంబాలన్నీ చీకట్లోనే ఉంటున్నాయి. గ్రామంలోని ఇతర బీసీ కాలనీల్లో కరెంట్ ఉన్నప్పటికీ, దళిత వాడలో మాత్రం కరెంట్ లేదు. విషయంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దళిత వాడలో వారం రోజులుగా కరెంట్ లేదు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జర చూడండి అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా దళిత వాడ ప్రజలు గ్రామ సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడుతున్నారు. మాదిగలంటే ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా..? అని నిలదీస్తున్నారు. బీసీ కాలనీల్లో కరెంట్ ఉంది. సర్పంచ్ కూడా మా కాలనీకి రావడం లేదు. ఇప్పటికే అధికారులను అడిగాం.. కానీ పట్టించుకోవడం లేదు.. కరెంట్ లేకపోవడంతో కాలనీలోకి పాములు వచ్చినా కనిపించడం లేదని, ఇప్పుడే ఒక పామును చంపామని దళితులు వాపోయారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
13-08-2024 మంగళవారం

# మాజీ అడ్వకేట్ తండ్రి పార్థివదేహానికి కేటీఆర్ నివాళులు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ తండ్రి బండ శ్రీహరి తుదిశ్వాస విడిచారు. ఈ క్రమంలో బాగ్‌లింగంపల్లిలోని బీఎస్ ప్రసాద్ ఇంటికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం మధ్యాహ్నం వెళ్లారు. బండ శ్రీహరి పార్థివదేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. బీఎస్ ప్రసాద్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు కేటీఆర్. బండ శ్రీహరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కేటీఆర్ వెంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

# మాజీ ఏ జీ పీ న్యాయవాది శశి భూషణ్ నూతన గృహప్రవేశం



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో రామ్ నగర్ లో మాజీ ఏ జీ పీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు న్యాయవాది కె శశి భూషణ్ నూతనంగా సొంత ఇల్లు నిర్మించుకున్నారు . ఆదివారం నాడు నూతన గృహప్రవేశం హెూమం ప్రత్యేక పూజలు సత్యనారాయణ స్వామి వ్రతం చేయించారు . శశిభూషణ్ బాల్య మిత్రులు నూతన గృహప్రవేశం సందర్భంగా హాజరయ్యారు . న్యాయవాది ధార వెంకటేష్ డాక్యుమెంటర్ రైటర్ అదిల్ పాషా ఎండి హలీం బిజెపి నాయకులు నారాయణదాసు వెంకట్ రమణ ఏర్పుల జ్ఞానేశ్వర్ యాదవ్ జర్నలిస్ట్ పోలిశెట్టి సురేష్ రెవెన్యూ ఉద్యోగి నందకిషోర్ శరత్ చంద్ర తదితరులు ఉన్నారు. నూతనంగా ఇల్లు నిర్మించుకున్న శశి భూషణ్ ను మిత్రులు అభినందించారు

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలంలో గండి లచ్చపేట గ్రామంలో మాదిగ బాంధవులు మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా %వీ్రూూ% జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేసిన సందర్భంగా మాదిగ రిజర్వేషన్ కు అనుకూలంగా పెద్ద కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని అంతేకాకుండా ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం చాలా సంతోషమని వర్గీకరణ సాధించుకోవడమే కాకుండా ప్రతి ఫలాలను మాదిగ మాదిగ ఉప కులాలు క్రిమిలేయర్ ను వర్తింపజేస్తూ సంపన్న వర్గాలకు కాకుండా ప్రతి ఒక్కరికి అందేలా అన్ని ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు అదేవిధంగా మహా జననేత గౌరవ మందకృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ సాధించి ఢిల్లీ నుండి 13వ తారీఖున హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ ఉపకులాలు ప్రజలు అన్నగారికి ఘన స్వాగతం పలకాలని ప్రతి ఊరు నుండి డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బయలుదేరి ఘన స్వాగతం.పలకాలని ఇందులో ప్రతి ఒక్కరు కదలి రావాలని ఈ సందర్భంగా కోరారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ పసుల కమలాకర్ నీరటి బాబు దేవయ్య రాకేష్ రాజనర్సి రాజయ్య కత్తెర శంకర్ లక్ష్మణ్ ఎల్లయ్య చందు దేవయ్య శ్రీనివాస్ ఎల్లయ్య చింటూ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను భూ కబ్జాదారుల నుండి రక్షణ కల్పించాలి

## కలెక్టర్‌ను కలిసిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా ప్రతినిధులు




**వరంగల్, నేటిధాత్రి :**
వరంగల్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ సత్య శారదని మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ తో మాట్లడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న భూకబ్జాదారుల నుండి భూములను కాపాడాలని పేదల భూములను కబ్జాదారుల నుండి పేదలను కాపాడాలని కోరుతూ కలెక్టర్‌కు పూల బోకే అందించిన అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర సంయుక్తంగా కలిసి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు పేదరా భూములు రక్షణ కల్పించాలని కోరారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..

- విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ
- ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య




**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలరు అందుకే పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జ్వరము, జలుబు, దగ్గు మొదలగు వాటికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రచ్చ కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి ప్రియాంక, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో, అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తిలో ప్రజలు వివిధ పన్నుల రూపములో జనరల్ ఫండ్‌గా జామ చేస్తారు. జనరల్ ఫండ్ త్రాగునీటి అవసరాలకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఉపయోగించాలి. వనపర్తి మున్సిపాలిలో జనరల్ ఫండ్ పక్కా దారి మల్లుతుందని అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యరంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మిషన్ భగీరథ నీరు సరఫరాలో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం. మున్సిపల్ పాలకవర్గం కమీషనర్ ఇళ్లల్లో ప్రభుత్వ మున్సిపల్ సిబ్బంది చే పని చేయడానికి వాడు కో వ డం ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించిన ఇద్దరికీ 10 లక్షలు వనపర్తి మున్సిపాలిటీ నుండి కేటాయించడం చట్ట విరుద్ధం : రామనుపాడు నుండి ప్రతిరోజూ నీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షలు బిల్లులు చేసుకున్నారు. లీకేజీల పేరుతో ఫైనాన్స్ నుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి పరికరాలు తెప్పించి అవి ఉండగానే ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్ల పేరుతో మోటర్ల పేరుతో లక్షల లక్షలు బిల్లులు చేసుకోవడం. మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్నా మున్సిపాలిటీ నుండి పెద్ద మొత్తంలో బిల్లులు పెట్టడం అవినీతి ఉంది అని వెంటనే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయాలని అఖిలపక్ష ఐక్య వేదిక కలెక్టర్‌ను కోరారు.

ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తో టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, బీ.జే.వై.ఎం పట్ట న అధ్యక్షుడు రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయకులు బోడ్డుపల్లి సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో దూకి ఇద్దరి ఆత్మహత్య



**వరంగల్, నేటిధాత్రి :** హన్మకొండ జిల్లా పైడిపెల్లి పరిధిలోని మద్యగూడెం చెందిన తిక్క అంజలి (25), సంగాల దిలీప్ (30) వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రాంచంద్రుని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. అయితే దిలీప్ కు నెక్కొండ మండలం జంజరపల్లికి చెందిన ఓ యువతితో వివాహం అయిందని, వారికి ఇద్దరు పిల్లలున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఏసీపీ నర్సయ్య సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. చెరువు గట్టుపై ఓ పల్సర్ బైక్ ఉందని, అలాగే అంజలికి చెందిన హ్యాండ్ బ్యాగ్ పోలీసులకు లభ్యం అయింది. అయితే వివాహేతర సంబంధం కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురై వారు ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎల్లారెడ్డిపేటలో చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ



**రాజన్న సిరిసిల్ల (ఎల్లారెడ్డిపేట), నేటిధాత్రి :**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వద్దకు వెళ్లి వారి చేతికి అందించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన జోగి భూమయ్య,గంట పద్మ,భూక్య పరశురాం,జహీరా బీ,మాసూరి శ్రీనివాస్ లకు సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా ఎంతో మంది నిరుపేదల మెరుగైన వైద్యానికి దోహదపడుతుందని అన్నారు. అనారోగ్యం భారినపడి పెద్దపెద్ద కార్పొరేట్ ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఎంతోమంది నిరుపేద ప్రజలకు సీఎంఆర్ఆఫ్ చెక్కు వరంల ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాడి రాంరెడ్డి,మండల ఉపాధ్యక్షులు గంట బుచ్చ గౌడ్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రఫీక్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అంతేర్పుల గోపాల్,గంట అంజయ్య గౌడ్, నంది కిషన్ బండారి బాల్రెడ్డి,ధర్మేందర్,రవి, ధ్యాగం నారాయణ, భూక్య పరుశురాం తదితరులు ఉన్నారు.

# రామకృష్ణాపూర్ పట్టణ బంద్‌కు సహకరించండి

## హిందూ ఐక్య సంఘాల వేదిక



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యాకాండకు నిరసనగా రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ బంద్ కు భారతీయ జనతా పార్టీ, హిందూ ఐక్య సంఘాల వేదిక పిలుపునిచ్చారు. నేటి మున్సిపాలిటీ బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు,వ్యాపార సంఘాలు, హెూటల్లు,ఆటో యూనియన్, రామకృష్ణాపూర్ మరియు గద్దెరాగడి లోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు స్వచ్చందంగా సంహకరించి బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా సంఘీభావంగా బంద్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఆరుముళ్ళ పోశం,బంగారు వేణుగోపాల్, ఠాకూర్ ధన సింగ్, పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, కట్ట ఈశ్వర చారి వైద్య శ్రీనివాస్, దండు రాజేందర్, శెట్టి రమేష్, నరసయ్య, దేవేందర్ మోతుకూరి, సంతురాం నాయక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్యను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత

## రాపోలు రామ్మూర్తి



**రఘునాథపల్లి (జనగామ), నేటిధాత్రి:**
వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యను సోమవారం హనుమకొండలోని ఆఫీసులో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాపోలు రామ్మూర్తి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు త్వరలో ఎంపీ నిధి నుండి అభివృద్ధి కోసం అధిక నిధులు ఇస్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత రాపోలు పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్.పీ



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా పోలీస్ టార్యాలయంలో జిల్లా ఎస్.పి రావుల గిరిధర్, ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా పోలీసు అధికారులకు సూచనలు చేశారుపోలీస్ ప్రజావాణిలో బాధితులు నుండి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కారం కోసం ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి ఎస్పీ సూచనలు ఇచ్చారు. ప్రజలు నిర్భయంగా, ఇతరుల ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.శ్రీ రావుల గిరిధర్,తెలిపారు ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అనిఎస్పీ తెలిపారు.

# హ్యూమన్ రైట్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా రాజేష్ యాదవ్



**మంచిర్యాల, నేటిధాత్రి :**
నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్ హెచ్ ఆర్ సి) మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కి, మరియు నేషనల్ చైర్మన్ మొహమ్మద్ యాసిన్ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నా నియమహానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి ,మిత్రులు సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు. రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.. నా పై నమ్మకం ఉంచి ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడ తీసుకువెళ్లడం, ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు దక్కేలా చేయడం మరియు విద్య వైద్యంలో ఉన్న లోపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ప్రజాదనం దుర్వినియోగం కాకుండా చూస్తానని జిల్లాలో ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని రాజేష్ యాదవ్ తెలిపారు.

# గ్రామీణ స్థాయి నుంచి ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం



**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ జయేందర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న చదువు లేకపోయినా ప్రతి ఒకరిలో ఒక ప్రతిభ దాగి ఉంటుంది దాన్ని వెలకి తీసి వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది 2024 సంవత్సరానికి గాను ఆరో విడత కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు కోరడం జరుగుతుంది వివిధ రంగాలలో నేల కొన్న సమస్యలకు పరిష్కారం కనుగొనటమే ఈ కార్యక్రమం లక్ష్యం ఇందులో అన్నదాతలకు విద్యావేత్తలకు వ్యాపారస్తులకు ఉద్యోగులు గృహిణులు ఇలా ఎవరైనా ఆవిష్కరణలు చేయవచ్చని ప్రభుత్వం చెప్పింది తమ ఆలోచనకు తాను సృజనాత్మకతకను జోడించి పూర్తి వివరాలతో తమ ప్రయోగ వలెను అని తెలియజేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తుంది కావున ఉపాధ్యాయులు పిల్లలకు తెలియజేసి ఐటిఐ రంగంలో ఉన్న విద్యార్థులకు వాళ్ల ప్రతిభను వెలకి తీసి వారికి ప్రోత్సహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రఘు ఈదునూరి శ్రీనివాస్ కొలుగూరి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్ ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం మండపల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు .ప్లడ్ కార్డులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు భోజన విరామ సమయంలో మాట్లాడుతూ జీరో వన్ జీరో పద్దు ద్వారా ప్రతినెల వేదాలు ఒకటవ తేదీ నాడు జీతాలు చెల్లించాలని ప్రమోషన్లు మరియు ట్రాన్స్ఫర్లు చేయాలని అలాగే హెల్త్ కార్డులు ఇవ్వాలని దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి నిరసన కార్యక్రమాలు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ బాలరాజు అంజయ్య శోభారాణి రేణుక జ్యోతి సరిత ప్రభాకర్ శివకుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మురికి కాలువ పూడిక తీయనందుకు మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో 15వ వార్డులో 9 సంవత్సరాల నుండి మురికి కాలువ నిండిందని పూడిక తీయకపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లలోకి వార్డులోకి రోడ్డుపైకి వస్తున్నదని కాలనీవాసి ఇటుకూరి రంజిత్ కుమార్ శెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు .వెంటనే మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకొని పూడిక నిండిన కాలువను తీయించాలని కోరారు.కాలువ దగ్గర చెట్లు అలం విపరీతంగా ఉండనము వల్ల ఇళ్లలోకి విష సర్పాలు వస్తున్నాయిని ఆయన పేర్కొన్నారు. ఇళ్లలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇన్చార్జి ఎమ్మార్వోగా జయంత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి ఇన్చార్జి.ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన జయంత్ కుమార్ ఇక్కడ తంగళ్ళపల్లిలో పనిచేస్తున్న ఎమ్మార్వో బదిలీపై వెళ్లడంతో నూతన ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన జయంత్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ప్రజలకు మా తరఫున ఏమైనా అవసరమునచో అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్చార్జి.ఎమ్మార్వోకి స్వాగతం పలుకుతూ ఆఫీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# రంగారెడ్డిలో స్కూల్ బస్సు బీభత్సం




**రంగారెడ్డి, నేటిధాత్రి :**
శంషాబాద్ బెంగుళూరు హైవే పై ఓ స్కూల్ బస్సు బీభత్సం సృష్టించింది. సాతంరాయి వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న పాద చారిని వేగంగా దూసుకొస్తున్న బస్సు ఢీకొట్టింది. బస్సు బలంగా ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి గాలీలోకి ఎగిరి బస్సుపై పడ్డాడు. తీవ్ర గాయాలతో పాదాచారి ఘటనా స్థలంలో ప్రాణాలు విడిచాడు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ బస్సులో అక్కడి నుంచి పారిపోయి నేరుగా ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
13-08-2024 మంగళవారం

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మార్నేనీ



**వర్ధన్నపేట, నేటిధాత్రి :**
వర్ధన్నపేట మండలం కాదరి గూడెం గ్రామానికి చెందిన రిటైర్ ఆర్ఎస్సై వంగాల చెల్మా రెడ్డి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు...వారి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు..





# విచ్చలవిడిగా 'పీడీఎస్' బియ్యం దందా..!

- అందరికీ కవర్లు ఇచ్చాము.. మమ్ములను ఆపేదే లేదు..
- నెక్కొండలో పట్టించుకోని అధికారులు ..!
- మేం పొలిటికల్ లీడర్లం.. మాకు అడ్డు వస్తే బండ్లు ఎక్కిస్తాం.!
- కింది నుండి మీది దాకా అధికారులందరూ మావైపే..
- పేట్రేగిపోతున్న అక్రమ రేషన్ బియ్యం దళారీలు.

**నెక్కొండ , నేటిధాత్రి:**
మండలంలో పిడిఎఫ్ బియ్యం దందా విచ్చలవిడిగా నడుస్తున్నది. అక్రమ రేషన్ బియ్యం కొనుగోలు దందా చేస్తూ రైస్ మిల్లర్ల అందినంత దోచుకుంటున్నారు ఈ దందా నెక్కొండ మండలంలో మిల్లర్ల చేతివాటంతో, అధికారుల మాయజాలంతో పిడిఎఫ్ రైస్ రోజుకు రెండు నుండి మూడు లారీలు రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్నాయి. రేషన్ బియ్యం కండ్ల ముందే పక్కదారి పడుతున్న చూచి చూడనట్టుగా నెలవారి మామూళ్లతో అధికారులు మిల్లర్లకు వత్తాసు పలకడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పేదవారికోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాలు ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున అందించే పిడిఎఫ్ రైస్ ను రేషన్ డీలర్ల తంబు పెట్టించుకుని ప్రజలకు డబ్బులు ఇస్తూ తక్కువ ధరకు కొనుగోలు చేసిన రేషన్ డీలర్లు మరియు కొంతమంది కొనుగోలుదారులు మిల్లర్లకు కింటాకు 2000 చొప్పున అమ్ముతూ పేద ప్రజల నోటి బుక్కను కొడుతున్నారు. కొంతమంది అక్రమార్కులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వత్తాసు పలకడంతో నెక్కొండ మండలంలోని పలు మిల్లర్లు వారి దందాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. అంతేకాక కొంతమంది మిల్లర్లు కిందిస్థాయి అధికారి నుండి పైఅధికారుల వరకు తాము నెలవారి కవర్లు విచ్చుకుందామని తమ దందాకు అడ్డు అదుపు ఎవరు లేరని చర్చించుకోవడం నెక్కొండ మండలంలో గుసగుసలాడుతుంది.

### కోట్ల రూపాయలు నొక్కేశారు పిడిఎఫ్ దందా కోసమేనా...!

మండలంలోని కొంతమంది రైస్ మిల్లర్లు ఖరీఫ్ రవి సీజన్లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు అమ్ముకొని కోట్ల రూపాయల రైసును ప్రభుత్వానికి అప్పగించవలసింది పోయి ఒక్కొక్క మిల్లర్ రెండు నుండి ఐదు కోట్ల వరకు ప్రభుత్వ ధాన్యాన్ని లూటీ చేసి అతి చౌకగా దొరికే పిడిఎఫ్ బియ్యని రేషన్ డీలర్ల ద్వారా మరియు కొంతమంది వ్యాపారం చేసే వారి దగ్గర నుండి సేకరించి ప్రభుత్వానికి చెల్లించడంతోపాటు మరి కొంతమంది మిల్లర్లు ఇక్కడ తక్కువ రేటుకు తీసుకొని పొరుగు రాష్ట్రాలకు ఎక్కువ రేటుకు దిగుమతులు చేయడం గమనార్హం.

### గ్రామాలలో ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు..

నెక్కొండ మండలంలో రైస్ మిల్లర్ల పిడిఎఫ్ దందా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి వానకాలం కావడంతో టూవీలర్ల పై బస్తాలలో పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యాపారులు ఒక్కొక్క మిల్లు దగ్గర 100 నుండి 150 బైకులపై, ఆటోలు, ట్రాక్టర్లు, బులోరా వాహనాల ద్వారా బియ్యాన్ని తరలిస్తుండడంతో వర్షాకాలం కాగా రోడ్లన్నీ పూర్తిగా బుర్దతో రద్దీగా ఉండడంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. ఇకనైనా వెంటనే ఉన్నత అధికారులు స్పందించి పక్కదారి పడుతున్న పిడిఎఫ్ దందాపై నిగా పెట్టి పేద ప్రజలు తినే బియ్యాన్ని కాపాడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### మేం పొలిటికల్ లీడర్లం మాకు అడ్డు వస్తే బండ్లు ఎక్కిస్తాం...!

మండల వ్యాప్తంగా కొన్నిరైస్ మిల్లు యజమానులు పొలిటికల్ లీడర్లు కావడంతో గ్రామాల్లోని ప్రజలను తమ దందాలకు అడ్డొస్తే బండ్లు ఎక్కిస్తామంటూ గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో ప్రజలు ఎవరికి చెప్పాలో తమకు అర్థం కావట్లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డిపై విమర్శలు సిగ్గుచేటు

- గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలోనే అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలా అమలులో విఫలం



**శాయంపేట, నేటిధాత్రి :**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెల్ల ప్రసాద్ మాట్లాడుతూ భూపాల పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల కాలం నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఇప్పటివరకు కూడా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు అని మొన్న మండలంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారని తులం బంగారం ఏమైందని విమర్శించారు అదేవిధంగా ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తారని అన్నారు ఇప్పటి వరకు ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో చెప్పాలని ఎద్దేవా చేశారు చాలామంది రైతులు రుణ మాఫీ జరగలేదని తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు గడిచిన 10 సంవత్సరాల కాలంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన ఘనత కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కు తుందని భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచిన ఘనత భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డికి దక్కుతుంది అని తెలిపారు ఈ కాంగ్రెస్ నాయకులకు మండల కేంద్రంలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ బిఆర్ఎస్ పార్టీ శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్ బిఆర్ఎస్ వి జిల్లా నాయకులు అరికిల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షునిగా సామంతుల శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



**వరంగల్, నేటిధాత్రి (న్యాయ విభాగం):**
వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదుల సమావేశం లో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది, తెలంగాణ స్టేట్ కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశానుసారం రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మని శేఖర్ రావు కమిటీని సోమవారం ప్రకటించారు. అధ్యక్షులుగా సామంతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎలుకూర్తి ఆనంద్ మోహన్, ఎండీ ఆజాం, గునిగంటి శ్రీనివాస్, ఇజ్జిగిరి సురేష్, కే. సంజయ్ కుమార్, జీ.వెంకట రమణ మరియు కన్వీనర్గా కే.రమేష్, మరియు జాయింట్ కన్వీనర్లుగా జీ.వీ.రమణ మూర్తి, జీ. హరి హర కుమార్ , ఎం.శ్రీనాథ్ బాబు, ఆర్.అమృత రావు, ఆర్.సురేష్, ఎండీ. జానీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు న్యాయవాదులు అభినందించారు. ఇట్టి సమావేశంలో పలువురు స్టేట్ మరియు జిల్లా లీగల్ సెల్ సభ్యులు పాల్గొన్నారు.

# లేబర్ కార్డుల పేరుతో అక్రమ దందా



**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు సమావేశంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ శాయంపేట మండలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కేంద్ర ప్రభుత్వం ద్వారా జారీ చేయబడే లేబర్ కార్డులను లేబర్ కార్డు జారీ కావడానికి అయ్యే రుసుము కంటే ఎక్కువ రూపాయలు వసూలు చేస్తున్నారు అదేవిధంగా లేబర్ కార్డు లబ్ధిదారుల కుటుంబంలో ప్రసవంకానీ, మరణంగాని సంభవించిన ఇన్సూరెన్స్ క్లైమ్ చేపిస్తామని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల వారి దగ్గర లేబర్ కార్డు ద్వారా ఇన్సూరెన్స్ అయి వచ్చిన డబ్బులలో సగం వాటాగా వసూలు చేస్తున్నారని దీనికి ఏ ఎల్ ఓ కార్యాలయంలోని అధికారులు కూడా సహకరిస్తున్నారని ఆయన అన్నాడు. ఇలాంటి సంఘట నలు ఇంకోసారి పునరావృతం కాకుండా ఉండాలి అంటే ఏ ఎల్ ఓ కార్యాలయానికి సంబం ధించిన ఉన్నత అధికారులు దర్యాప్తు చేసి ఇలాంటి వసూళ్లను చేసిన వ్యక్తులు మరియు వీరికి సహకరిస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున ఆందోళన కార్యక్ర మాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మాజీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు బాసాని విద్యా సాగర్ ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు అనుమండ్ల రమేష్ బూత్ అధ్యక్షుడు మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం

## ఏకు కార్తీక్ దళితబందు సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షులు



**పరకాల, నేటిధాత్రి :**
దళితబంధు రెండవ విడత లబ్ధిదారులు ఏకు కార్తీక్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరిగా కలెక్టర్ కి వినతి పత్రము అందజేయడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల అకౌంట్లో ఉన్న నగదును ఫ్రీ చేయడం జరిగింది. ఫ్రీజింగ్ ను వెంటనే ఎత్తివేసి లబ్ధిదారుల ఖాతాలో అమౌంటును జమ చేయలని సోమవారం రోజున కలెక్టర్ ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని అన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని ఒక మంచి ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం ను ఎలక్షన్లుకోడ్ అయిపోయిన తర్వాత కూడా ఇంతవరకు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయలేదు తక్షణమే ప్రభుత్వం స్పందించి తగు నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బందు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టై ,బెల్టుల పంపిణీ



**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టులు 5000 రూపాయల విలువ గల వాటిని పంపిణీ చేశారు. సుప్రజా ఫార్మసీ యజమాని అచ్చ జనార్ధన్ వరంగల్ తన పుట్టినరోజు సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్,సుప్రజా ఫార్మసీ యజమాని అచ్చ జనార్ధన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమకు తోచినంత ఏదో ఒక రకంగా దాతలు సహాయం చేయాలని అచ్చ సుదర్శన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.రవీందర్ విద్యా వాలంటీర్లు బాపూరావు పరిశవేని జ్యోతి,అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, ఐఆర్పి రమేష్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం

## తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు






**వరంగల్ జిల్లా , నేటిధాత్రి :**
వరంగల్ జిల్లా సహకార కేంద్రం ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో ఈ నెల 19 వ తేది లోగా సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓని ఆదేశించారు. ప్రతి సంఘాలను సందర్శించి ఋణ మాఫీ పొందిన రైతులకు వీలైనంత త్వరగా తిరిగి రెన్యువల్ చేయాల్సిందిగా తద్వారా రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి ఇబ్బందులు తలెత్తకుండా సాగు చేస్తారని సూచించారు. లోన్ రికవరీ మరియు పాలసీ మార్గదర్శకాలపై,విద్య రుణాలు,దీర్ఘకాలిక రుణాలు, బంగారం రుణాలు,డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు...
ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి,కృష్ణ మోహన్,గంప శ్రవంతి,రాజు,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు..

# దుగ్గొండి కేజీబీవీలో వైద్య శిబిరం



**నర్సంపేట, నేటిధాత్రి :**
దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం ఆర్.బి.ఎస్.కె ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిని మంజుల అధ్యక్షతన విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె వైద్యంలో డాక్టర్ రవీందర్ డాక్టర్ మృదుల ఫార్మసిస్టు అన్నపూర్ణ ఏఎన్ఎం దివ్య, పాఠశాల అధ్యాపక బృందం రమ,అనూష, స్రవంతి,సరస్వతి, పుష్పలీల,సంధ్య లావణ్య పాల్గొన్నారు.

# బ్యాంక్ మిత్ర రౌతు సౌందర్యకు ఉత్తమ సేవకురాలుగా గుర్తింపు



**నర్సంపేట, నేటిధాత్రి :**
దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల ఏపీజీవీబీ మందపల్లి శాఖ పరిధిలోని మందపల్లి గ్రామం బ్యాంక్ మిత్ర రౌతు సౌందర్యను హనుమకొండలోని ఏపీజీవీబీ రీజనల్ ఆఫీసులో ఆర్ఎం నాగచైతన్య సన్మానించారు. అమే చేసిన సేవలను గుర్తించి ప్రశంసలతో కూడిన బహుమతిని అందజేశారు. ఏపీజీవీబీ బ్యాంక్ మిత్రగా గ్రామస్థాయిలోని ఆ బ్యాంక్ ఖాతాదారులకు అం దుబాటులో ఉంటూ, ఎంతో ఓర్పుతో కూడిన సేవలను అందిస్తూ, ఏపీజీవీ బీకి చెందిన రికరింగ్ డిపాజిట్స్ తో పాటుగా, ఆయా రకాల ఇన్సూరెన్స్లను చేయించడంవల్ల బ్యాంక్ మిత్ర సౌందర్యకు మంచి గుర్తింపు లభించింది. బ్యాంక్ మిత్రగా నాసేవలను గుర్తించి నన్ను సన్మా నించిన ఏపీజీవీబీ ఆర్ ఎంకు, ఏపీజీవీబీ మేనేజర్ ఎంజెఐ కిషోర్ బాబుకు, ఐరెక్స్ డిస్టిక్ హెడ్ పి.శోభన్ బాబుకు, నర్సంపేట డివిజన్ ఐరక్స్ ఛానల్ మేనేజర్ కొర్ర నర్సింహకు, బ్యాంక్ మిత్ర రౌతు సౌందర్య కృతజ్ఞతలను తెలియజేశారు.

# తిరంగ యాత్రలో పాల్గొన్న కొండేటి శ్రీధర్




**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర బిజెపి ప్రభుత్వంతో అభివృద్ధి చెందిన భారతదేశ గౌరవాన్ని చాటి చెప్పేలా,ఈ ఆగస్టు 15 వ తేదిన భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 13 వ తేది నుండి 15 వ తేది వరకు ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను వేగురవేయాలనే దృక్పథంతో లిహర్ ఘర్ తిరంగా అభియాన్ లి కార్యక్రమంలో భాగంగా 75 అడుగుల పొడవుతో ఉన్న జాతీయ జెండాతో వరంగల్ పోచమ్మమైదాన్ నుండి చౌరస్తా వరకు వరంగల్ జిల్లా %దీజీవీ% జిల్లా అధ్యక్షులు ఎర్రగొళ్ళ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీరంగా యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొనీ యాత్రను ప్రారంభించిన మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్..
ఈ యాత్రలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, రాష్ట్రా కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రాష్ట్రా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు మళ్ళాడి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు రాణా ప్రతాప్, యువకులు పాల్గొన్నారు...

# నాగార్జున సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లు మూసివేత..



**నల్లగొండ,నేటిధాత్రి:**
నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను అధికారులు నిలుపుదల చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకు 18 గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. అనంతరం అన్ని గేట్లను మూసివేశారు. మధ్యాహ్నం వరకు క్రస్ట్ గేట్ల ద్వారా 1.43 లక్షల క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,541 క్యూసెక్కులు, కుడికాలువకు 3937 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి ద్వారా 29,273 క్యూసెక్కుల నీటిని వదిలారు. కాగా, నాగార్జునసాగర్ పూర్తి నీటిమట్టం 590 అడుగులకుగాను ప్రస్తుతం 588.80 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా గరిష్ఠ నీటినిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 305.46 టీఎంసీలులు ఉన్నాయి.

## సాగర్‌లో ఏపీ అధికారుల దౌర్జన్యం..

నాగార్జునసాగర్ డ్యామ్ పైనుంచి క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన గేటు తాళాన్ని ఆంధ్రా అధికారులు ధ్వంసం చేశారు. క్రస్ట్ గేట్ల సమీపానికి వెళ్లడానికి అనువుగా కొన్నేండ్ల క్రితం వాక్‌వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. దానికి ఆంధ్రా, తెలంగాణ రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేయగా నిర్వహణ పూర్తిగా తెలంగాణ అధికారులు చేపడుతున్నారు. ఆదివారం ఆంధ్రాకు సంబంధించిన సుమారు 20 మంది అధికారులు ఏపీ సీఎం పేషీ నుంచి వచ్చారు. వాక్‌వే బ్రిడ్జి గేట్‌కు తాళం వేసి ఉండటంతో తెలంగాణ ఎస్పీఎఫ్ అధికారులను తాళం చెవి అడిగారు. దాంతో వారు కొంత సమయం పడుతుందని చెప్పడంతో ఆంధ్రా అధికారులు దౌర్జన్యంతో గేట్ తాళం పగులగొట్టి **వాక్‌వే బ్రిడ్జి మీదికి వెళ్లిపోయారు.**
13వ గేట్ వరకు తమ ఆధీనంలో ఉన్నదంటూ తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ ఉద్యోగులు వాపోతున్నారు. డ్యామ్‌పై కంట్రోల్ రూమ్ 26వ గేట్ అవతల ఉన్నదని అక్కడికి వెళ్లి డ్యూటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫొటోలు, వీడియోలు ఉన్నతాధికారులకు పంపించినట్టు సమాచారం. ఈ ఘటనపై ఈఈ మల్లికార్జునరావును వివరణ కోరగా ఆంధ్రా అధికారులు తాళం పగులగొట్టిన విషయం తన దృష్టికి వచ్చిందన్నా రు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్య లు తీసుకుంటామని తెలిపారు. డ్యామ్‌పై పహారా కాస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆంధ్రా నుంచి ఎవరు వచ్చినా అనుమతిస్తున్నది.

# 15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఫైర్




**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుంది.. కానీ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మండిపడింది. 15 రోజుల్లో మా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తేల్చిచెప్పింది. ఇవాళ హైదరాబాద్‌లో అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఏర్పడింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు.
ఇవాళ రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం ఏ విధంగా జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందో ఇప్పుడు మళ్లీ అదే విధఃగా జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతుంది.. పీఆర్సీ, డీఏ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు.. కానీ దానిపై స్పందన లేనే లేదు. గతంలో రెండు డీఏలు ఇవ్వకుంటేనే ధర్నాలు చేసేవాళ్లం. కానీ ఇప్పుడు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ వెంటనే అమలు చేయాలి. ఈ విషయాన్ని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పెట్టింది. హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలి. గత ప్రభుత్వం మాకు కంట్రిబ్యూషన్ కింద హెల్త్ స్కీం చేస్తాం అన్నారు.. జీవో కూడా వచ్చిందని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు గుర్తు చేశారు.

## మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం..

ఉద్యోగ సంఘాలతో సమావేశం అవుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఇప్పుడు తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, సీఎం సిద్ధంగా లేనట్లు అనిపిస్తుంది. భాగ్యనగర్ సొసైటీ, ఇతర సొసైటీ భూములను మాకు అప్పగించాలని కోరుతున్నాము. 15 రోజుల్లో మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం. అన్ని జిల్లాల్లో తిరిగి అందరిని కలుపుకొని ముందుకు పోతాం. మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని మాత్రమే మేం కోరుతున్నాం అని పేర్కొన్నారు.

## కొన్ని డిపార్ట్‌మెంట్‌ల్లో జీతాలు ఒకటో తేదీన రావడం లేదు..

ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నారు.. కానీ ఇంకా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల్లో జీతాలు ఒకటో తేదీన రావడం లేదు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. మా న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి. సమస్యలు పరిష్కారం చేయకుంటే మా కార్యాచరణ ప్రకటిస్తాం. మా సమస్యలపై అందరిని కలుస్తాం. గురుకుల పాఠశాలలో సమస్యలు వెంటనే పరిష్కారించాలి. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరి ఈ జేఏసీ పని చేస్తోంది అని ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ పర్యటన

### బీఆర్ఎస్ దుష్ప్రచారాలపై ఎంపి చామల మండిపాటు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా విదేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అమెరికా పర్యటన ముగిసి దక్షిణ కొరియాకు సీఎం రేవంత్ బృందం వెళ్లిందని చెప్పారు. ఇప్పటివరకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ముందుకొచ్చాయని అన్నారు. ఐటీ, ఫార్మా, ఏఐ కంపెనీలతోపాటు మరికొన్ని కంపెనీలు ఇన్వెస్ట్ చేయడానికి అగీకరించాయని చెప్పారు. 8 నెలల్లో రెండు సార్లు విదేశీ పర్యటనలు జరిగాయని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు అందరికీ తెలుసునని చెప్పారు. చెప్పినట్టుగా సీఎం రేవంత్ రైతు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. అయితే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ విదేశీ పర్యటనపై కూడా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తప్పులు చేస్తే నిలదీయండి కానీ బురద జల్లవద్దని హితవు పలికారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో పదేళ్లు కుటుంబ పాలన సాగిందని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వారే అన్ని పదవులు పొందారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని తెలిపారు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో సోషల్ మీడియాను పెంచి పోషిస్తున్నారని విమర్శలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బంధువులైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి వస్తే స్వాగతిస్తామని అన్నారు. తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సూచించారు. పదేళ్లు చేయనిది.. 8 నెలల్లోనే చేయాలని ప్రశ్నించారు. కొంత సమయం ఇస్తే అన్ని పూర్తి చేస్తామని వివరించారు. మళేశ్వరం, సుంకిశాల కూలడానికి తామే కారణం కాదని .. సుంకిశాల తప్పిదం బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలు 8 మంది ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా 8 మంది ఉన్నామని అందరం కలిసి కేంద్రం నుంచి తెలంగాణకు అభివృద్ధి కోసం నిధులను తెచ్చుకుందామని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

# ప్రాంతీయ పార్టీలకు సెగ పెడుతున్న మోడీ !



**నేటిధాత్రి డెస్క్:**
ప్రాంతీయ పార్టీలకు దేశంలో రాజకీయ మనుగడ జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. బిజెపి ముఖ్యంగా మోడీ ద్వయం ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారు గట్టిగా నిలదీయలేక పోతున్నారు. దేంలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాంతీయ పార్టీలను కేంద్రం కూడా విశ్వాసంలోకి తీసుకోలేక పోతున్నది. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ఎలాంటి సమస్యపైనా చర్చ చేయకుండా మమ అనిపించడమే ఇందుకు నిదర్శనం. జీఎస్టీపై నిర్మలా సీతారామన్ తలబిరుసుగా సమాధానం ఇచ్చినా రాష్ట్రాల్లో గట్టిగా నిరసనలు తెలపలేక పోయారు. ప్రజల సమస్యలను నిలదీయడంలో ఈ పార్టీలు విఫలం అవుతున్నాయి. ఇకపోతే దారికి తెచ్చుకునే క్రమంలో జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించు కోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బ తీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. బెయిల్ దొరక్క పోవడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు. జార్ఖడ్ సిఎం సోరేన్ ఎలాగో బెయిల్ దక్కించుకుని మళ్లీ పీఠం ఎక్కారు. అయినా వీరికి తాత్కాలిక ఏరట మాత్రమే దక్కింది. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనయ కూడా బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్ల గొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం అని భావించారు. మొన్నట ఇపార్లమెంట్ ఎన్నికల్లో ఇది కొంత మేర సఫలం అయ్యింది. అందుకే కాంగ్రెస్ ఎక్కువ సీట్లను దక్కించుకోగలిగింది. అదే సమయంలో బిజెపి తన సీట్లను భారీగా కల్పోయింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందు వల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. రాజకీయంగా మరింతగా బలపడేం దుకు మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశ మవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని
కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 10 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. సరికదా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయగలిగారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపితో జతకట్టడం ద్వారా బిజెపి లబ్ది పొందింది. తమిళనాడులోని రెండు ప్రాంతీయ పార్టీలూ బీజేపీకి దూరంగా మారాయి. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. తెలంగాణలో మోదీ ఉధృత ప్రచారం చేసినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అత్తెసరు సీట్లు వచ్చాయి. మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారనే ప్రచారం ఉంది. అందుకు పాలు రాష్ట్రాల్లో నేతలు ఇడి, సిబిఐ కేసుల్లో జైలుకు వెళ్లారు. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను సిఎం పదవి వీడేలా చేసింది. అయితే ఆయన చట్టపరంగా పోరాడి బెయిల్ తెచ్చుకోగలిగారు. ఇప్పుడు ఆయన ఇక తన పోరాటం బిజెపిపైనే అని ప్రకటించారు. అయితే ఏ ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ అనుభవాన్ని అవి విస్మరించాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ పరిస్థితిని అధిగమించి ప్రజారంజక పాలన సాగిస్తేనే ప్రాంతీయ పార్టీలకు మనుగడ ఉండలదు.

# కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణే లేదు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పాలనలో హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థుల ప్రాణాలకు రక్షణే లేకుండా పోయిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గ్రెస్ ఏడునెలల పాలనలో ప్రభుత్వ గురుకుల పాఠశాల్లో 36 మంది విద్యార్థులు మృతి చెందారన్నారు. 500 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలయ్యారన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆదివారం విద్యార్థి విద్యుత్ షాక్‌కు గురయ్యాడన్నారు. విద్యార్థుల మరణాలపై సీఎం, మంత్రులు, అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. ఒకటి తర్వాత ఒకటి ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.
36 మంది విద్యార్థుల మరణాలకు రేవంత్‌రెడ్డి సర్కార్ కారణం కాదా? అంటూ ప్రశ్నించారు. గురుకులాల్లో పేద పిల్లల ప్రాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రక్షణ లేదని.. నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు పెట్టడంతో వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారన్నారు. హాస్టల్స్‌లో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల విద్యావ్యవస్థ రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టుగా ఉందన్నాన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా గురుకుల పాఠశాలల్లో చదువుకునేందుకు అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేసిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ కలిపి 1,022 గురుకులాలను నెలకొల్పిందని.. అందులోనూ అత్యంత వెనకబడిన, అనాథ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేసి విద్యాప్రవేశాలను కల్పించిందన్నారు.
డిగ్రీ వరకు ఉచితంగా ఉన్నతవిద్యను అందించిందన్నారు. అట్టడుగువర్గాల్లో అక్షరకాంతులను నింపుతూ, నవ, విద్యాతెలంగాణ నిర్మాణానికి బాటలు వేసిందన్నారు. గతంలో తాను ఐదేండ్ల పాటు ఎస్సీ వెల్ఫేర్ మంత్రిగా పని చేశానని.. చాలా ఏండ్ల పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పిల్లలు విద్యకు దూరంగా ఉన్నారన్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా డబ్బులు ఖర్చు పెట్టలేని పరిస్థితి ఉండేదని.. అత్యంత నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. ఫలితాలు కూడా అద్భుతంగా వచ్చాయని కొప్పుల ఈశ్వర్ తెలిపారన్నారు. కానీ, కేసీఆర్ పరిపాలనలో గురుకుల పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు గురుకులాల్లో చదువుకునే ఒక్కో విద్యార్థిపై రూ.1.20లక్షలు ఖరు చేసి ఉన్నత విద్యను అందించామంటూ కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు.

# షేక్ హసీనాకు ఆశ్రయం సరైనదే

### కేంద్ర నిర్ణయాన్ని సమర్థించిన శశిథరూర్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
బంగ్లాదేశ్‌లో హింసాత్మక నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి.. పారిపోయి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడంపై కాంగ్రెస్ సీనియర్, ఎంపీ శశిథరూర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. షేక్ హసీనాకు ఆశ్రయం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. ‘మనం షేక్ హసీనాకు సాయం చేయకపోతే అది భారతదేశానికే అవమానం అయ్యేది. స్నేహితుడితో మనం చెడుగా ప్రవర్తిస్తే ఎవరూ మనకు మిత్రులు కావాలని కోరుకోరు. షేక్ హసీనా భారతదేశానికి స్నేహితురాలు. భారత్ ఆమెకు సన్నిహితురాలు. స్నేహితుడు ఇబ్బందుల్లో
ఉన్నాడంటే సాయం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించకూడదు. భారత ప్రభుత్వం చేసిన పనిని నేను ఒక భారతీయుడిగా అభినందిస్తున్నాను. ఆమెకు భద్రత కల్పించి ఇక్కడికి తీసుకురావడానికి, ఇచ్చాక భద్రత కల్పిస్తూ భారత్ సరైన పని చేసింది‘ అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇక పొరుగు దేశంలో అధికార మార్పిడి భారత్‌కు ఏమాత్రం ఆందోళన కలిగించబోదని ఆయన అన్నారు. ఈ మేరకు ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లోని పరిణామాలు భారత్‌తో ఆ దేశ సంబంధాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయని ప్రశ్నించగా.. బంగ్లాదేశ్‌తో భారత్‌కు సహజ సిద్ధమైన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని అన్నారు. బంగ్లాదేశ్ ప్రజల శ్రేయస్సు భారత్ తొలి లక్ష్యం అని అన్నారు. ప్రాధాన్యత పరంగా చూస్తే దేశం రెండవ స్థానంలో, ఏ రాజకీయ వ్యక్తి అయినా మూడవ స్థానంలో ఉంటారని చెప్పారు. ‘మనం ఎలప్పుడూ బంగ్లాదేశ్ ప్రజలతో ఉన్నాం. 1971 యుద్ధం సమయంలో వారితోనే ఉన్నాం. బంగ్లాదేశ్ ప్రజలు కష్ట, సుఖాల్లోనూ వారి వెంటే ఉన్నాం. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా భారత్‌తో స్నేహపూర్వకంగానే ఉన్నారు. భారత్ కూడా ఆ సంబంధాన్ని మరింతగా దృఢంగా కొనసాగించింది. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య బంధంలో ఎలాంటి తగ్గుదల ఉండకూదు‘ అని శశిథరూర్ అభిలాషించారు. ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్‌లో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం విషయంలో భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శశిథరూర్ వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా మహమ్మద్ యూనస్ తనకు తెలుసునని, అతను అత్యంత గౌరవనీయమైన వ్యక్తి అని మెచ్చుకున్నారు. జమాతే ఇస్లామీ లేదా పాకిస్తానీ ఐఎస్ఐ కంటే.. అమెరికాకే ఎక్కువ దగ్గరగా ఉన్నారని భావిస్తున్నట్టు చెప్పారు. ఇక బంగ్లాదేశ్‌లో బలమైన ఉనికి ఉన్న చైనీయులు ఈ పరిణామంతో మరింత విస్తరించడానికి ఒక అవకాశంగా భావించవచ్చునని విశ్లేషించారు. ఇక మధ్యంతర ప్రభుత్వ కూర్పు ఎలాంటి ఆందోళనలు లేవని అన్నారు. దేశం శాంతి, మైనారిటీల రక్షణ కోసం తాత్కాలిక ప్రభుత్వ అధినేత చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# గిరిజన నేతలపై కక్షసాధింపులు

### ఇక పోరాటమే శరణ్యమన్న సోరేన్ !



**రాంచీ,నేటిధాత్రి:**
జైలునుంచి విడుదలయిన సందర్బంగా తన చేతిపై వేసిన జైలు ముద్రను చూపిస్తూ..ఇటీవల జార్ఖండా సిఎం హేమంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివాసీ, దళిత నేతలపై మోడీ ప్రభుత్వం కక్షగట్టిందన్నారు. ఇక తన పోరాటం దీనికి వ్యతిరేకంగానే సాగుతుందని అన్నారు. దేశంలో దళితులు, గిరిజనులు అధికారానికి దూరంగా ఉండేలా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో నిజాయితీ ఉండాల్సిందే. అవినీతికి పాల్పడే నేతలను దునుమాడాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహాయింపు కారాదు. అయితే జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌ను వేటాడి వెంటాడి ఇడి వేధించిన తీరు కళ్లకు కనబడుతున్న వేధింపు చర్యగానే చూడాలి. గిరిజన నేత కావడంతో దిక్కులేని పక్షిలా ఉన్నాడు. అదే ఎన్‌డిఎ గూటికి చేరివుంటే సోరేన్‌కు ఈ కష్టాలు తప్పేవి. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ముఖ్యమం త్రులను మాత్రం ఏమీ చేయలేకపోయారు. ఇక్కడ వీరిని ట్రంప్ కార్డుల్లా వాడుకుంటున్నారు. రేపు ఏ అవసరం
వస్తుందో అన్న భయంలో కాపాడుకుంటూ వచ్చారు. అయితే అవినీతి, అహంకారానికి పాల్పడిన కెసిఆర్ కుటుంబంపై రంకెలు వేసిన ప్రధాని మోడీ ఆయనపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. అందుకే ప్రజలు తీర్పు ఇచ్చి వారిని అధికారానికి దూరం చేశారు. అలాగే ఎపిలో కూడా జగన్ బెయిల్‌పై ఉన్నా పట్టించుకోలేదు. కేసులు ఏవీ ఆయనను ఏమీ చేయడంలేదు. ఇదంతా మోడీ ప్రాపకం వల్లనే అని చెప్పాల్సిన అవసరం లేదు. కానీ జార్ఖండ్‌లో మాత్రం హేమంత్ సోరెన్ ప్రభుత్వం బలైంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)ని ప్రయోగించి ఏకంగా ముఖ్యమంత్రి నే అరెస్టు చేయించింది. జార్ఖండ్‌ను తీవ్ర అస్థిరతలోకి నెట్టింది. ఈడీ అధికారుల చర్యల కారణంగా తాను, తన కుటుంబం బాధపడ్డామనీ, తీవ్రమైన మనో వేదనను ఎదుర్కొన్నామనీ, తెలిపారు. ఓ గిరిజన ముఖ్యమంత్రికి ఇంతటి అవమానం జరుగుతుందని అనుకోలేదు. కెసిఆర్, జగన్‌లకు లేని వేధింపులు సోరేన్‌కు మా÷–తరమే ఎందుకని ప్రజలు ఆలోచించాలి. గతంలో అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ కూడా ఇలాగే ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బిజెపిలో చేరాక అవినీతి కేసులు మాయమయ్యాయి. భూకుంభకోణానికి సంబంధించి విచారించటం కోసం హేమంత్‌కు ఈడీ గతంలో అనేక సార్లు సమన్లు పంపింది. దాదాపు తొమ్మిది సార్లు హేమంత్ ఈడీ సమన్లను విస్మరించారు. నిజానికి కుంభకోణాలకు, అవినీతికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా శిఓకు గురి కావాల్సిందే. కానీ జార్ఖండ్ మాత్రమే టార్గెట్ కావడం...కేవలం ఎన్‌డిఎ గుప్పిట లేకపోవడమే. తెలుగు రాష్ట్రాలకు ఓ న్యాయం జార్ఖండ్‌కు మరో న్యాయం సరికాదు. అసలు రాస్ట్రాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే. అప్పులకుప్పగా చేసి, దివాళా తీయించిన తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ విషయంలో మోడీ ప్రేమ చూపడం సరికాదు. ఢిల్లీ మద్యం స్కామ్‌లో ఉన్న వారినెవరినీ వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో ప్రకటించారు. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని హెచ్చరించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. ఈ దేశంలో ఎవరైనా నేరం చేస్తే శిక్ష పడేలా చేసే హక్కు న్యాయస్థానాలకే కాని ప్రభుత్వాలకు ఉండదు. ఢిల్లీ మద్యం స్కామ్ ఇప్పటికే సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. మనీలాండరింగ్ చట్టాన్ని నిర్విచక్షణగా అమలు చేయడం పట్ల సుప్రీంకోర్టు ఇప్పటికే అనేక అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అయినప్పటికీ ప్రధానమంత్రి స్వయంగా తాను రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానని బహిరంగ సభల్లో ప్రకటించారు. హేమంత్ సోరేన్ చివరకు న్యాయ పోరాటం ద్వారా బెయిల్ తెచ్చుకున్నారు. జగన్, కెసిఆర్‌లతో పోలిస్తే హేమంత్ చేసిన నేరాలు పెద్దవేమీ కాదు. కఇదంతా కేవలం రాజకీయ దుర్బుద్ధితో చేసిందని హేమంత్ తాజాగా ఆరోపించారు. దీనిని రాజకీయంగానే పోరాడుతామని అన్నారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
అమెరికా షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా ఆరోపణలు మరోసారి అదానీ గ్రూప్‌స్టాక్స్‌ను కుదిపేశాయి. ఈసారి అదానీ గ్రూప్ సంస్థలను నేరుగా లక్ష్యంగా చేసుకోనప్పటికీ.. గతంలో చేసిన ఆరోపణలకు కొనసాగింపుగా ఈసారి సెబీ చీఫ్‌ను ఈ వ్యవహారంలోకి లాగడం గమనార్హం. దీంతో అదానీ గ్రూప్ స్టాక్స్‌పై మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తుండడంతో ఆ గ్రూప్ కంపెనీల షేర్లన్నీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ ఉదయం బీఎస్ఈలో ఏకంగా 17 శాతం మేర నష్టపోయింది. అదానీ టోటల్ గ్యాస్ 13.39 శాతం, ఎన్డీటీవీ 11 శాతం, అదానీ పవర్ 10.94 శాతం చొప్పున నష్టపోయాయి. అదానీ గ్రీన్ ఎనన‌ర్జీ 6.96 శాతం, అదానీ విల్మర్ 6.49 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5.43 శాతం, అదానీ పోర్ట్స్ 4.95 శాతం, అంబుజా సిమెంట్స్ 2.53 శాతం, ఏసీసీ 2.42 శాతం చొప్పున నష్టపోయాయి. అయితే, తర్వాత కాస్త కోలుకున్నాయి. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ నియంత్రణలోని కొన్ని బెర్ముడా, మారిషస్ ఫండ్‌లలో సెబీ చీఫ్ మాధబి పురి, ఆమె భర్త ధావల్ బచ్‌లు 2015లో పెట్టుబడులు పెట్టారు. ఈ దంపతుల వాటాల నికర విలువ 10 మిలియన్ డాలర్ల (సుమారు రూ.83 కోట్ల) వరకు ఉండొచ్చని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. 2017లో సెబీ పూర్తికాలపు సభ్యురాలిగా మాధబి నియమితులయ్యారు. 2022 మార్చిలో సెబీ ఛైర్‌పర్సన్‌గా పదోన్నతి పొందారు. తమకు వాటాలున్న విదేశీ సంస్థలు కనుకే, అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ తూతూమంత్రంగా జరిగేలా చేశారన్నది హిండెన్‌బర్గ్ తాజా ఆరోపణ. దీన్ని సెబీ చీఫ్‌తో పాటు అదానీ గ్రూప్ కూడా ఖండించింది. అయితే తమ ఆరోపణలను ఖండిస్తూ సెబీ చీఫ్ మాధబి బచ్ చేసిన ప్రకటన మరిన్ని సంక్లిష్ట ప్రశ్నలు లేవనెత్తుతోందని అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ పేర్కొంది. సెబీ చీఫ్ స్పందనపై ఆ సంస్థ ఆదివారం రాత్రి మరోసారి సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించింది. మాధబి స్పందనలో ఆమెకు బెర్మడా/మారిషస్ ఫండ్లు ఉన్నాయన్న విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయని పేర్కొంది. దీంతోపాటు ఆ ఫండ్స్‌ను ఆమె భర్త ధావల్ చిన్ననాటి మిత్రుడు నడుపుతున్న విషయం కూడా తేలిందని పేర్కొంది. ప్రస్తుతం అతడు అదానీ గ్రూపులో డైరెక్టర్‌గా చేస్తున్నారని వెల్లడించింది. అదానీ విషయంలో దర్యాప్తు చేసే బాధ్యతను సెబీకి అప్పగించారు. వాటిల్లో బచ్ వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయని వెల్లడించింది. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుందని ఆరోపించింది. సెబీలో నియామకంతో ఆమె 2017లో స్థాపించిన కంపెనీలు నిద్రాణమైపోయాయని పేర్కొంది. 2019లో ఆమె భర్త సదరు సంస్థల బాధ్యతను స్వీకరించారని వెల్లడించింది. అదానీకి చెందిన మారిషస్, ఆఫ్‌షోర్ షెల్ సంస్థల వివరాలను తెలుసుకోవడంలో సెబీ ఆసక్తి చూపకపోవడం తమను ఆశ్చర్యపరిచిందని పేర్కొంది.ఈ ఆరోపణలను సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ తోసిపుచ్చారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండిస్తూ మాధబి, ఆమె భర్త ధావల్ బచ్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. హిండెన్‌బర్గ్ ఆరోపణలు ఆధారరహితమని, ఎటువంటి నిజాలు లేవన్నారు. ’మా జీవితం, ఆర్థిక అంశాలు తెరిచిన పుస్తకం. అదానీ గ్రూప్‌పై సెబీ విచారణ జరిపాక, హిండెన్‌బర్గ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇందుకు ప్రతిస్పందనగా మా వ్యక్తిత్వ హననానికి ఆ సంస్థ పాల్పడటం చాలా దురదృష్టకరం’ అని అన్నారు. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలు అర్థరహితమని కొట్టిపారేశారు. బచ్‌తో ఎటువంటి వాణిజ్య సంబంధాలు తమకు లేవని అదానీ గ్రూప్ స్పష్టంచేసింది.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన జరగాలి
- పేదల ప్రజల పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి
- ముఖ్యమంత్రి ఢిల్లీ టూర్ తర్వాత ప్రజా సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్తాం
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**భూపాలపల్లి నేటిధాత్రి:**
పేద ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చాలని సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే దేశంలో నీట్ లీకేజీ లాంటి అనేక సమస్యలు తలెత్తి విద్యార్థులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తనకు సహకరించిన మిత్రపక్షాలకే అధిక నిధులు కేటాయించి పక్షపాత ధోరణితో అవలంబించిందని అన్నారు.కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం చేసి మొండిచేయి చూపించారని మండిపడ్డారు.
ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిన దుయ్యబట్టారు. అదేవిధంగా రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు నియంత్రిత్వ ధోరణితో అవలంబించిందని, ప్రజలు కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారని ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన ఈ ప్రభుత్వం కొనసాగించాలని అన్నారు. 10 సంవత్సరాలు ఒంటెద్దు పోకడలతో విసుకు చెంది రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనను కోరుకున్నారని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ మధ్యాహ్న భోజనం పేదలకు రావలసిన పెండింగ్ డబ్బులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా టూర్ తర్వాత మరొకసారి సిపిఐ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలు అట్లాగే పక్కా ఇల్లు నిర్మాణం కోసం అనేక రకాలైన సమస్యలపై ముఖ్యమంత్రికి మా ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి వివరించడం జరుగుతుందని తెలిపారు. అట్లాగే సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కాబోతున్న సందర్భంగా దేశంలో రాష్ట్రంలో సిపిఐ బలోపేతానికి జిల్లా కౌన్సిల్ సమావేశాల అనంతరం వరంగల్లో మూడు రోజులు రాష్ట్రస్థాయి సమావేశాలు ఉంటాయని ఈ సమావేశాల్లో పార్టీ అభివృద్ధి కోసం అనుసరించిన విధానాలపై చర్చించడం జరుగుతుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు భవిష్యత్తు కర్తవ్యాలపై ప్రణాళిక రూపొందికించుకొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించే విధంగా మా కార్యాచరణ ఉంటుందని చాడ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కౌన్సిల్ సభ్యులు మోట పలుకుల రమేష్, పైళ్ల శాంతి కుమార్, మామిడాల సమ్మిరెడ్డి, సోత్కు ప్రవీణ్ కుమార్, మతాంగి రామచందర్,ఎం విజేందర్,క్యాథరాజు సతీష్, తాళ్ల పోశం, నెరేళ్ల జోసఫ్,వేముల శ్రీకాంత్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా, నేటిధాత్రి:**
డీఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో వున్న పల్లె దవాఖాన నీ డి ఎం హెచ్ ఓ రఘు నాథ్ స్వామి తో కలిసి సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తమ సమస్యలను ఆశా వర్కర్లు తెలియజేయడం జరిగింది. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ విజయ రాణి , డి ఆర్ రమాదేవి,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్



పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ,కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బేతాల బాలరాజు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో గుండాల ప్రభుత్వ దవాఖాన



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
మారుమూల గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని నవ చైతన్య యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 24 గంటలు ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ,రాత్రి వేళల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని,స్టాఫ్ నర్సులు ఆసుపత్రిలో లేరని, ఇల్లందు స్టాఫ్ నర్స్ ను డిప్యూటేషన్ పై ఉంచారని గతంలో ఉన్న ముగ్గురు స్టాఫ్ నర్సులు ట్రాన్స్ఫర్లు పై వెళ్లారని,వారి స్థానంలో స్టాఫ్ నర్స్ లను కేటాయించలేదని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ముగ్గురు స్టాప్ నర్సులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎంబిబిఎస్ డాక్టర్లు రాత్రి వేళల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో డైలీ టెస్టులు నిర్వహించాలని, గ్రామాల్లో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించాలని. పూర్తిస్థాయి యాంటీబయోటిక్ మందులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ కు వినతీపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నవ చైతన్య యువజన సంఘం నాయకులు ఎం. అశోక్, ఎన్. వెంకన్న, సంతోష్,సునీల్,సతీష్, వరుణ్,నవీన్,పి ఉదయ్,ప్రసాద్ సోహెల్ వెంకటేష్,యస్కే ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# మగవాళ్లైనా ఇక నుంచి ప్రెగ్నెన్సీ స్టేటస్ చెప్పాల్సిందే

**లండన్, నేటిధాత్రి:**
బ్రిటన్ ఆరోగ్య శాఖ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. ఎక్స్-రే, సీటీ, ఎంఆర్ఐ స్కానింగ్ చేయించుకునే మగ పేషంట్లకు చెందిన ప్రెగ్నెంట్ స్టేటస్ తెలుసుకోవాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఇటీవల ఓ ట్రాన్స్‌జెండర్ వ్యక్తి సీటీ స్కాన్ చేయించుకున్నాడు. అయితే అతను ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఆ స్కానింగ్ జరిగింది. ఎక్స్‌రే, సీటీ, ఎంఆర్ఐల వల్ల.. పుట్టబో యే బిడ్డలకు ప్రమాదం ఉంటుందని, అందుకే స్కానింగ్‌కు ముందు.. మగవాళ్లైనా వాళ్ల ప్రెగ్నెన్సీ స్టేటస్ తెలుసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులు తమ ఆదేశాల్లో తెలిపారు. 12 ఏళ్ల నుంచి 55 ఏళ్ల మధ్య ఉన్న మగవారిని ఆ ప్రశ్నలు వేయాలని అధికారులు సూచించారు. పురుషులైనా,



ట్రాన్స్‌జెండర్లైనా, ఇంటర్‌సెక్స్ పేషెంట్లు ఎవరు ఉన్నా వారి ప్రెగ్నెన్సీ స్టేటస్ తెలుసుకోవాలన్నారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం స్కానింగ్ ఎవరు చేయించుకున్నా వాళ్లు జెండర్‌తో పాటు ఫెర్టిలిటీ స్టేటస్ చెప్పాల్సి ఉంటుంది. బ్రిటీష్ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల కొందరు డాక్టర్లు, పేషంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఎంక్వైరీ ఫారమ్‌లను ఇప్పటికే లండన్‌లోని పలు ఆస్పత్రులు వాడడం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.

## మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన

# తహసిల్దార్ నాగప్రసాద్.



**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కేంద్రంలోని మీసేవ కేంద్రాలను సోమవారం కరకగూడెం తహసిల్దార్ నాగప్రసాద్ అకస్మిక తనికి నిర్వహించారు. మండల పరిధిలో మూడు మీసేవ కేంద్రాలు ఉండగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ సేవ కేంద్రంలో ధృవీకరణ పత్రాలు ఏమైనా నవోదయ ఉంటే వెంటనే తమ దగ్గరికి తీసుకురావాలని అన్నారు. తమ దృష్టికి తీసుకురాకుండా ఉంటే వారిపై చట్టరీత్యా శిక్షలు విధించబడును. ప్రభుత్వం నిర్ణయించిన ధర లను మాత్రమే తీసుకోవాలని అని అన్నారు. స్వికరదారుడు నుంచి ఎక్కువ ధర తీసుకున్నట్టు ఫిర్యాదులు వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని ఆయన అన్నారు.

# బుద్ధారం గ్రామంలో

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- బుద్ధారంలో అభివృద్ధి పనులు ప్రారంభం



**గణపురం, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్ధారం గ్రామంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు సోమవారం మండలంలోని బుద్ధారం నుండి పొట్టిగుట్ట రోడ్డు మరమ్మతు కొరకు మరియు బుద్ధారం ఎస్సీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు పనుల శంకుస్థాపన చేసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామాలలో ఏ సమస్యను లేకుండా పరిష్కరించి మండలాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాజీ సర్పంచ్ గండ్ర ఆగమరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగపల్లి భాస్కర్ గణపసముద్రం మత్స్య శాఖ డైరెక్టర్ గుళ్ల రాజకుమార్ సీనియర్ నాయకులు అంబటిపల్లి సంపత్ రావు మాల బద్రయ్య ఐలు స్వామి యాదవ్ గుల్ల భద్రయ్య మరియు అధికారులు పాల్గొన్నారు

# జెండా ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్

## రాష్ట్ర నిర్మాణ బాధ్యులు తక్కలపల్లి శ్రీనివాస్




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం స్థానిక రావినారాయణరెడ్డి భవన్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యతలు తక్కలపల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వసంత్రం లక్ష్యంగా విద్యార్థులను చైతన్యం చేసిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ స్వతంత్ర ఉద్యమ సమయంలో అక్కడక్కడ ఎవరికి వారుగా పోరాడుతున్న విద్యార్థులను ఏకం చేసి జాతీయస్థాయిలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘముగా ఏఐఎస్ఎఫ్ నిలిచింది 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో ..భగత్ సింగ్ ..రాజ్ గురు.. సుఖ్ దేవ్ .. ఆజాద్ ..ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం ..బాబరుద్దీన్ బాసు.. ప్రేమ్ నారాయణ.. భార్గవ్..లా నాయకత్వన ఏఐఎస్ఎఫ్ సంఘం ఆవిర్భవించింది ఈ విద్యార్థి సంఘం నేటికీ 88 సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ విద్య కాషాయకరణకు వ్యతిరేకంగా కామన్ విద్యా విధానం కోసం విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ నాటి నుండి నేటి వరకు విద్యార్థుల పక్షాన నిలబడిన ఏఐఎస్ఎఫ్ లో ప్రతి ఒక్క విద్యార్థులు విద్యార్థి సంఘంలో చేరి ఆ జెండాను భావితరాల కోసం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేసుకోవాలి తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్యపై అదే విధంగా సంక్షేమ హాస్టల్ లో మెస్ చార్జీలు పెంచాలని యూనివర్సిటీలలో విసి లను నియమించాలని తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ఇలా అనేక పోరాటాలు చేసిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ ఆ పోరాటాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతమాత బానిస సంకెళ్లు నుంచి విముక్తి కావాలని ఎందరో విద్యార్థుల విప్లవ కిషోర్ల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసఫ్, పోతుల పవన్, ఒడ్దులే సాకేత్ రెడ్డి, మహేందర్, రాధిక, చల్లూరి రక్షిత, గోలి లావణ్య, శరణ్య, రామ్ చరణ్, రాజ్ కుమార్, రాజుల శివ,తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాలమండలం లో అన్నీ గ్రామల లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని తహసీల్దార్ హేమ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు, మండలం లోని 25 గ్రామ పంచాయితీల తొ పాటు ఆమ్లెట్ గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి పర్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ మాట్లాడుతూ అన్నీ గ్రామల లో వర్ష కాలం సీజన్లో, సీసన్ వ్యాధులు అరికట్టేటందుకు దోమల మందు పిచికారీ చెయ్యాలి,, బ్లీచింగ్ పౌడర్ నీరు నిల్వ ఉన్న ప్రాంతల లో చల్లాలి, కానీ ఎక్కడ కూడా చల్లిన దాకాలు కాన




రావడం లేదు, గ్రామాల లో వ్యాధుల ను అరికట్టేటందుకు హెల్త్ క్యాంపు ల ను నిర్వహించాలని, సైడ్ కాలువల ను శుభ్రం చెయ్యాలని, మంచి నీరు రోజు అందించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఈ సమస్య ల ను పరిష్కారించాల ని కోరడం జరిగింది, నిర్లక్ష్యం గా వ్యవహారిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో నాయకులు పార్టీ కార్యదర్శి బోడ అరేందర్,, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘ నియోజకవర్గ ఇంచార్జి చేరిపెల్లి విజయ్,, ఎఇ ఎస్ఏ మండలం ఉప అధ్యక్షుడు రేణుకుంట్ల రాజేష్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని బుద్ధారం నుండి పొట్టిగుట్ట రోడ్డు మరమ్మతు కొరకు బుద్ధారం ఎస్సీ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు శిలాఫలకాలు వేసి శంకుస్థాపన చెనారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామాలలో ఏ సమస్యను లేకుండా పరిష్కరించి మండలాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ



సర్పంచ్ గండ్ర ఆగమరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగపల్లి భాస్కర్, గణపసముద్రం మత్స్య శాఖ డైరెక్టర్ గూళ్ల రాజకుమార్, సీనియర్ నాయకులు అంబటిపల్లి సంపత్ రావు, మాల బద్రయ్య, ఐలు స్వామి యాదవ్, గుల్ల భద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రంథపాలక (బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు అందుకున్న చంద్రమౌళి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ శాస్త్ర పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్సార్ రంగానాథన్ జయంతి సందర్భంగా తెలంగాణ స్టేట్ సెంట్రల్ లైబ్రరీ హైదరాబాదు నందు గ్రంథా పాలకుల (లైబ్రేరియన్స్ డే) దినోత్సవం జరిగినది ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి అత్యుత్తమగా విధులు నిర్వహించినటువంటి గ్రంథా పాలకులను ఎంపిక చేసి ఉత్తమ గ్రంథపాలకులుగా అవార్డు అందజేసినారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జిల్లా గ్రంథాలయ సంస్థ లో ఉద్యోగ విధిని నిర్వహిస్తున్నటువంటి గ్రంథ పాలకులు తుడుం చంద్రమౌళి గ్రంథాలయ సంస్థకు చేసిన సేవలను గుర్తించి వారిని ఉత్తమ గ్రంథాలయ అధికారిగా ఎంపిక చేసి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ చేతుల మీదుగా ఉత్తమ గ్రంథపాలక (బెస్ట్ లైబ్రేరియన్ అవార్డు) పురస్కారం అందజేసినారు ఆయనకు శాలువా కప్పి ప్రశంస పత్రం మెమొంట అందజేసి అభినందించినారు,



# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

- భారీగా తరలివచ్చిన భక్తులు
- స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ



**గణపురం నేటిధాత్రి:**
గణపురం మండలం కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉ దయం గణపతి పూజతో అర్చకులు నాగరాజు కార్యక్రమాలు ప్రారంభిం చారు అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నందీశ్వర అభిషేకం నిర్వహించారు మహిళలు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు అభిషేకం అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివా రిని దర్శించుకున్నారు హారతి అనంత రం అర్చకులు జూలపల్లి నాగరా జు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసా దాలను అందజేసారు

# జపోరిజియా అణువిద్యుత్తు కేంద్రంలో భారీగా మంటలు



**మాస్కో, నేటిధాత్రి:**
రష్యాలోని జపోరిజియా అణు విద్యుత్తు కేంద్రంలో భారీగా మంటలు వస్తున్నాయి. ఆ ప్లాంట్ నుంచి నల్లటి పొగ తీవ్ర స్థాయిలో వస్తోంది. డ్రోన్ల దాడి వల్లే ప్లాంట్‌లో అగ్నిప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. జపోరిజియా ప్లాంట్ ప్రమాదం జరగడానికి నువ్వంటే నువ్వే కారణమని ఉక్రెయిన్, రష్యా దేశాలు ఆరోపణలు చేసుకుంటున్నాయి. రెండేళ్ల నుంచి ఆ ప్లాంట్ వద్ద రష్యా దళాలు పాగా వేశాయి. అణు కేంద్రం నుంచి నల్లటి దట్టమైన పొగ వస్తున్నట్లు యూఎన్ న్యూక్లియర్ వాచ్‌డాగ్ పేర్కొన్నది. ఉక్రెయిన్ దళాలు రష్యాలోకి చొరబడ్డాయి. సుమారు 30 కిలోమీటర్ల లోపలికి దూసుకెళ్లాయి. ఆ సమయంలో ఉక్రెయిన్ దళాలు డ్రోన్లతో దాడి చేసినట్లు తెలుస్తోంది. ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం జరిగినా.. రేడియేషన్ లేదని జపోరిజియా గవర్నర్ తెలిపారు. న్యూక్లియర్ లీక్ వల్ల రేడియేషన్ ప్రమాదం లేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా వెల్లడించారు. అయితే తమ దేశాన్ని కించపరిచేందుకు రష్యానే ఆ ప్లాంట్‌లో అగ్నిప్రమాదాన్ని సృష్టించినట్లు ఆయన ఆరోపించారు. డ్రోన్లతో దాడి చేయడం వల్ల పవర్ ప్లాంట్‌లోని ఫెసిలిటీ సెంటర్‌లో మంటలు వ్యాపించినట్లు రష్యా న్యూక్లియర్ పవర్ ఏజెన్సీ రోసాటమ్ తెలిపింది. కూలింగ్ టవర్స్‌కు తీవ్రంగా డ్యామేజ్ జరిగినట్లు చెప్పింది. అణు కేంద్రాలను టార్గెట్ చేసే రీతిలో దాడులు జరిగినట్లు ఆ సంస్థ సీఈవో అలెక్సే తెలిపారు. ముందుజాగ్రత్తగా ప్లాంట్‌లో ఉన్న ఆరు రియాక్టర్లను ప్రస్తుతం షట్‌డౌన్ చేశారు.






# 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్

**దేస్క్, నేటిధాత్రి:** మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ మూవీని డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీం ఆ తర్వాత సీనియర్ నటి మధుబాల 'పన్నగ' అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబోతుందని..తెలుగు సీనియర్ నటుడు దేవరాజ్ 'ముండడు' అనే ఎరుకల దొర పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం. ఈ సినిమాలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. అడవినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి. నల్ల కనుమ నేలలో పుట్టారు. మొసళ్ళ మడుగు నీరు తాగి పెరిగారు. భిల్ల జాతి అధినేత చండుడు. రాతి గొడ్డళ్లే వీరి ఆయుధం. శత్రువుల రక్తంతోనే అభిషేకం అంటూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.



# రవితేజ 'కోహినూర్'? తెలంగాణ నేపథ్యంలో సినిమా

హీరో రవితేజ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' ఈ నెల 15న విడుదలకానుంది. ఇదిలావుండగా రవితేజ 75వ సినిమా టైటిల్ గురించి ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తున్నది. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రకటన వెలువడింది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రవితేజ పాత్ర పేరు లక్ష్మణభేరి. ఈ చిత్రానికి 'కోహినూర్' అనే టైటిల్ పరిశీలనలో ఉందని సమాచారం. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కమర్షియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు.

# పాటకు ట్రోల్స్‌రానందుకు సంతోషం



అగ్ర కథానాయిక జాన్వీకపూర్ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన సినిమా విశేషాలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటుంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతో ఈ భామ తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా నుంచి 'చుట్టమల్లే..' అనే ప్రేమగీతాన్ని విడుదల చేశారు. ఈ పాట సోషల్‌మీడియలో ట్రెండింగ్‌లో ఉంది. జాన్వీకపూర్ అందచందాలు, ఎన్టీఆర్ నృత్యాలు అభిమానులను అలరిస్తున్నాయి. ఈ పాట గురించి తాజా ఇంటర్వ్యూలో మాట్లాడింది జాన్వీకపూర్. సాధారణంగా ఏదైనా పాట రిలీజైనపుడు అందులోని లోపాలను చూపిస్తూ ట్రోల్స్ చేస్తుంటారని, అయితే 'చుట్టమల్లే' పాటకు ఎలాంటి ట్రోల్స్ రాకపోవడం చాలా ఆనందంగా ఉందని జాన్వీకపూర్ చెప్పింది. ఈ పాటకు సంబంధించి అభిమానులు చేస్తున్న రీల్స్‌ను తన సోషల్‌మీడియా ఖాతాల్లో ప్రతిరోజు షేర్ చేస్తున్నది జాన్వీకపూర్. 'దేవర' చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది.

# మరిదిని పొగడ్తలతో ముంచెత్తిన కత్రినా కైఫ్



బాలీవుడ్ స్టార్ నటి కత్రినా కైఫ్ తన మరిది నటుడు సన్నీ కౌశల్‌ను పొగడ్తల్లో ముంచెత్తింది. తాను నటించిన సినిమా చాలా నచ్చిందని మళ్లీ రిపీట్‌గా చూస్తున్నట్లు తెలిపింది. బాలీవుడ్ భామ తాప్సీ పన్ను విక్రాంత్ మాస్సే సన్నీ కౌశల్ వచ్చిన చిత్రం 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా'. 2021లో మర్డర్ మిస్టరీ కథాంశంతో వచ్చి ఓటీటీలో బ్లాక్ బస్టర్ అందుకున్న 'హసీన్ దిల్‌రుబా' అనే సినిమాకు సీక్వెల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. జయ్‌ప్రద్ దేశాయ్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదల అయిన విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ఆగష్టు 09 నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ తమ్ముడు సన్నీ కౌశల్ కీలక పాత్రల్లో నటించారు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ మూవీతో పాటు సన్నీ కౌశల్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ మూవీపై కత్రినా పోస్ట్ పెడుతూ 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' సినిమా చాలా బాగుంది. మువీ మొత్తం ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సాగింది. ఈ మూవీని మధ్య మధ్యలో పాస్ చేస్తూ.. అందులో వచ్చే ట్విస్ట్‌లను నా భర్త (విక్కీ కౌశల్ ) చెప్పసాగను. ఈ సినిమా ఇంతటి విజయం సాధించి నందుకు కాంగ్రాట్స్ ఆనంద్ ఎల్ రాయ్, జయ్‌ప్రద్ దేశాయ్, తాప్సీ నీ నటన చాలా బాగుంది నవ్వు చంపేశావు. విక్రాంత్ మాస్సే ఎప్పటిలాగే నీ యాక్టింగ్‌తో మరోసారి నిరుపించుకున్నావు. చివరిగా నా మరిది (సన్నీ కౌశల్).. మూవీ చూస్తుంటే సర్‌ప్రైజ్ అయ్యాను. నీలో ఈ యాంగిల్ కూడా ఉందని. మువీ చూస్తుంటే మీ వైపు ఆలోచిస్తే.. మీరు చెప్పేది సరైనది. మీరు ఎప్పుడు కరెక్ట్. అంటూ తన మరిదిపై ప్రశంసలు కురిపించింది కత్రినా.



# సామాన్యుడి అసాధారణ ప్రయాణం



వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'మట్కా'. కరుణ కుమార్ దర్శకుడు. చిత్రీకరణ పూర్తయి ంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆదివారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో హీరో వరుణ్‌తేజ్ యంగ్‌స్టర్, మిడిల్ ఏజ్డ్ మ్యాన్‌గా రెండు విభిన్నమైన లుక్స్‌తో ట్కస్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఓ సాధారణ యువకుడు అసాధారణ శక్తిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరించేలా ఫస్ట్‌లు క్ పోస్టర్‌ను తీర్చిదిద్దారు. 'పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తు_న్నాం. భిన్న కాలవ్యవధుల్లో నడిచే ఈ కథలో వరుణ్‌తేజ్ నాలుగు గెటప్స్‌లో కనిపిస్తారు. దేశం మొత్తం సంచలనం సృష్టించిన యథార్థ సంఘటనల స్ఫూర్తి తో ఈ సినిమాను తెరకెక్కించాం' అని చిత్రబృందం పేర్కొంది. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్‌చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిషోర్ కుమార్, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాతలు: విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్.

# మాకు ఎంగేజ్‌మెంట్ అయిన 9 ఏండ్ల తర్వాత పెళ్లి చేసుకున్నాం

బాలీవుడ్ నటి తాప్సీ పన్ను రీసెంట్‌గా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. డెన్మార్క్‌కు చెందిన మతియాస్ బో అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. అయితే పెళ్లి అనంతరం తన భర్త గురించి కానీ.. తన గురించి కానీ ఎక్కడ న్యూస్ రాలేదు. తాప్సీ కూడా అతడితో ఉన్న ఫొటోలను పోస్ట్ చేయలేదు. అయితే తన తాజా చిత్రం ఫిర్ ఆయీ హసీన్ దిల్రుబా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఆగష్టు 09న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తన రిలేషన్‌షిప్ గురించి అడుగగా.. తాప్సీ సమాధానమిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. 23న పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే అయితే తన ఎంగేజ్‌మెంట్ మాత్రం 9 ఏళ్ల క్రితమే అయినట్లు ప్రకటించింది. మతియాస్ బో ను నేను 11 ఏళ్ల ముందు కలిశాను. 1 ఇయర్ వరకు డేటింగ్‌లో ఉన్న తర్వాత మతియాస్ నాకు ప్రపోజ్ చేశాడు. అప్పుడే మేము ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాం అయితే ఇన్ని సంవత్సరాలు మేము విడిపోకుండా ఉన్నామంటే అది ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ వల్లనే. అయితే మా ఫస్ట్ డేట్‌కి దుబాయ్ వెళ్లామని చెప్పుకోచ్చింది. ఇక తాప్సీ భర్త విషయానికి వస్తే.. మథియాస్ బో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు. ఇతడు 2012 సమ్మర్ ఒలింపిక్స్‌లో రజతం సాధించాడు. అలాగే 2015 యూరోపియన్ గేమ్స్‌లో బంగారు పతక విజేత, 2012 మరియు 2017లో రెండుసార్లు యూరోపియన్ ఛాంపియన్‌గా నిలిచాడు.



# 'దేవర'పై శాస్త్రి గారు అంచనాలు పెంచేస్తున్నారు!

ఆర్ఆర్ఆర్ తరువాత పాన్ ఇండియా కథానాయకుడిగా మారిన ఎన్టీఆర్ నటిస్తున్న తాజా చిత్రం 'దేవర'. బాలీవుడ్ బ్యూటీ, స్వర్గీయ నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా టాలీవుడ్‌లో అరంగ్రేటం చేస్తున్న సంగతి తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి ఆర్ట్స్ అండ్ యువసుధా సినిమాస్ పతాకంపై నందమూరి కళ్యాణ్ రామ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు 27న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించి విడుదలైన ప్రచార చిత్రాలు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. అయితే ఇటీవల విడుదలైన రెండో లిరికల్ సాంగ్‌కు కాస్త మిశ్రమ స్పందన వచ్చింది. అంతేకాదు ఈ సాంగ్‌పై సోషల్‌మీడియాలో చాలా ట్రోల్స్ కూడా వచ్చాయి. అయితే ఎట్టకేలకు ఆ సాంగ్ మెల్లగా చార్ట్ బస్టర్‌లో చేరిపోయింది. అయితే ఇప్పుడు అందరి చూపు మూడో సాంగ్‌పై వుంది. త్వరలోనే ఆ సాంగ్ రాబోతుంది. ఇక మూడో సాంగ్ గురించి గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి పెట్టిన పోస్ట్ రానున్న సాంగ్‌పై అంచనాలు పెంచే విధంగా వుంది. " నిన్న రాత్రి నేను ఆయుధ పూజ సాంగ్ షూట్ చూస్తూ చాలా భావోద్వేగానికి గురయ్యాను. నా పక్కన వున్న దర్శకుడు శివ గారు డాన్స్ డ్యుయెట్ అయితే వేరే లెవల్ పూనకాలు అన్నారు. అదే మాట మీతో అన్నా నిజ్జంగా.. నిజ్జం.. అంటూ పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. దీంతో పాటు ఫుల్ లెంగ్త్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంపై ఈ చిత్ర సినిమాటోగ్రఫర్ రత్నవేలు కూడా ట్విట్టర్‌లో ఈ పాట గురించి పోస్ట్ చేస్తూం పాట విజువల్‌గా ఎంత బాగుంటుం దో. అనిరుధ్ సంగీతం ఎలా వు ంటుం దో.. చెప్పేశాడు. దీంతో పాట విజువల్‌గా కూడా మరో స్థాయి లో వుంటు ందని అభిమా నులు పండుగ చేసుకుంటున్నారు.



మంగళవారం

# ఆరోగ్య ధాత్రి

## ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

## వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%శా% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%శా% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

## ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

## సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్లగ్లెసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

## గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

## ఇద్దరిలో ఒకరు ఎందుకలా



హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు

కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

## పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-10




# రోహౌజ్‌లు కూల్చగలరా!

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive

## వారి మెడబట్టి గెంటగలరా! సీఎం వచ్చేలోపు పూర్తి చేసుకోండి!?



గతంలో ఈ అక్రమ కట్టడాలను కూల్చాలని ఇచ్చిన ఉత్తర్వులు




## రోహౌజ్‌ల స్థానంలో అపార్టుమెంట్లు కడితే మూడు వేల మందికి నివాసం.

- అసలు రోహౌజ్‌ల నిర్మాణమే నేరం!
- రోహౌజ్‌లకు స్థలాల కేటాయింపులే అక్రమం!
- 250 మంది సినీ గద్దలకు 14 ఎకరాలు కేటాయింపు దుర్మార్గం.
- గత పాలకులకు, హామీ ఇచ్చిన పాలకులకు తేడా కనిపించడం లేదంటున్నారు.
- సీఎం. స్పందించి కార్మికులకు న్యాయం జరిగితేనే ప్రజా పాలనకు పేరు.
- చిత్రపురిలో 1536 ఎస్ఎఫ్‌టికి మించి ఇల్లు నిర్మించవద్దు!
- అపార్టుమెంట్ల నిర్మాణాలు తప్ప ప్రత్యేకంగా ఇండ్ల నిర్మాణానికి ఆస్కారమే లేదు!

- సీఎం హామీ బేఖాతరు చేస్తున్న అధికార గణం.
- రోహౌజ్‌ల యాజమానులకు అధికారుల బాసట.
- కోట్లు చేతులు మారినట్లు వినిపిస్తున్న ఆరోపణ?
- అందుకే అధికారులు దగ్గరుండి అందిస్తున్న సహకారం!
- తప్పు చేస్తున్నామనే భావన లేదు!
- తర్వాత ఇబ్బంది పడతామన్న భయం లేదు.
- లంచాలకు తెగబడి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు.
- పెద్ద వారికి కొమ్ము కాస్తున్నారు.
- అందుకే సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చేలోపు.. హడావుడిగా రోహౌజ్‌ల నిర్మాణం.
- రోహౌజ్‌ల నిర్మాణాలు కొన్ని గతంలో కూల్చేశారు.
- ఇప్పుడు వాటికి మళ్ళీ మరమ్మత్తులు చేస్తున్నారు.
- లక్షలు తీసుకొని అధికారులు సహకరిస్తున్నారు.
- అందరి దగ్గర కలిపి కోట్లు దిగమింగారు.
- అందుకే హడావుడి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు!
- అమెరికా పర్యాటక ముగించుకొని సీఎం వచ్చే లోపు పూర్తి చేయాలని చూస్తున్నారు.







- కార్మికుల కలను తుంచి పెద్ద వాళ్లు దూరి ఆవాసం.
- నాకు రెండు కావాలని ఓ మంత్రి అన్నట్లు వార్తలొచ్చాయి?
- మంత్రి అండతోనే నిర్మాణాలు పూర్తి చేస్తున్నట్లు వినిపిస్తున్న విమర్శలు.
- కార్మికులకు న్యాయం చేయాల్సిన మంత్రే సినీ పెద్దలకు కొమ్ము కాయడం విడ్డూరం!

హైదరాబాద్,నేటిధాత్రి:

అన్యాయం అనేది ఎక్కడైనా అన్యాయమే...అక్రమం అన్నది ఎప్పుడైనా అక్రమమే అని అనుకుంటాం. కాని వాటికీ మినహాయింపులు కొన్ని సార్లు కనిపిస్తుంటాయి. చట్టం చుట్టమైనప్పుడు కొంత మంది ఎన్ని అన్యాయాలు చేసినా, అక్రమాలు చేసిన అవి కనిపించవు. అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగే అవకాశాలుండవు. అక్షరాల ఇక్కడ ఇదే జరగుతోంది. నలభై సంవత్సరాల నిరీక్షణను కూడా సమాధి చేస్తున్నారు. పేదలను తీవ్ర అన్యాయాలకు గురి చేస్తున్నారు. చిత్ర పురిలో ఇది యదేచ్ఛగా జరుగుతోంది. కార్మికులు నెత్తి నోరు మొత్తుకొని చెబుతున్నారు. కాని వారి ఆవేదన వింటున్నవారు లేరు. విన్నా చూద్దాం, చేద్దాం అని చేతులు దులుపుకుంటున్నారు. దాంతో రెండు దశాబ్దాలుగా సినీ కార్మికులు గూడు లేక, గుండె చెదిరిపోతోంది. వారి కల కలగానే మిగిలిపోతోంది. వారి కళ్లముందే వారి భూమిలో ఇతరులు ఇండ్లు కట్టుకుంటుంటే చూస్తూ వుండిపోవాల్సివస్తోంది. ఏ నాయకుడినైనా వారి కన్నీళ్లతో మాత్రమే కాళ్లు కడగగలరు. ఏ అధికారికైనా రెండు చేతులెత్తి మొక్కగలరు. లేకుంటే కాళ్లు పట్టుకొని కన్నీటి పర్యంతమౌతారు. అంతకంటే ఏమీ చేయలని అభాగ్యుంటే అందరికీ చులకనే...అందుకే చిత్రపురిలో పెద్దలు తమకు తామే రెడ్ కార్పెట్ వేసుకున్నారు. చిత్రపులో ఓ 14 ఎకరాలు స్వాదీనం చేసుకున్నారు. సొసైటీని గుప్పిట్లో పెట్టుకొని ఎవరికి వారు ఆ పద్నాలుగు ఎకరాలు పంచుకున్నారు. రోహౌజ్‌లు నిర్మించుకున్నారు. కార్మికుల కోసం ఓ మహానుబావుడి త్యాగం వృధా చేస్తున్నారు. ఆ వ్యక్తి ఆశయాన్ని గంగలో కలుపుతున్నారు. ఎందుకంటే కార్మికులకు కేటాయించాల్సిన భూమిని సినీ గద్దలకు అప్పగించడం అన్నది ఎవరికీ అక్రమంగా కనిపించడం లేదు. కార్మికులకు చెందాల్సిన భూమి పిడికెడు మంది గద్దలు పంచుకుంటుంటే అన్యాయం అనిపించడం లేదు. కార్మికుల కల తుంచేస్తే కూడా అది ఎవరికీ తప్పనించడం లేదు. ఇక్కడ కొత్తగా వెలుగులోకి వచ్చిన ఓ విషయం అందర్నీ విస్మయానికి గురి చేస్తోంది.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినీ కార్మికులకు న్యాయం చేయాలన్న ఆలోచనతో వున్నారు.**

ఒక రకంగా చెప్పాలంటే పట్టుదలగా వున్నారు. దాంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత అనేకసార్లు చిత్రపురిపై చర్చ జరిగింది. ఆ సమయంలో కార్మికుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాగైనా వారికి న్యాయం చేయాలన్న సంకల్పంతోనే వున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన ఈ ఎనమిది నెలల సమయంలో ఆయన అటు పాలనాపరమైన విషయాల్లోనూ, ఎన్నికల వ్యవహారాలలో కొంత బిజీబిజీగా వుండాల్సివచ్చింది. కొన్ని విషయాలపై పూర్తి దృష్టిపెట్టే అవకాశం లేకపోయింది. కాని చిత్రపురి విషయంలో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఎలాంటి షశబిషలు లేవు. అయితే ముఖ్యమంత్రి గత కొంత కాలంగా పాలనాపరమైన అంశాలపై ఎక్కువ దృష్టిపెట్టాల్సిరావడంతో చిత్రపురి కథ ఆయన ముందుకు పూర్తిగా రాలేదు. ఇదే సమయంలో ఆయన తెలంగాణకు పెట్టుబడుల ఆకర్షణ కోసం అమెరికా పార్యటనకు వెళ్లారు. ఇదే అదునుగా చిత్రపురి పెద్దలు తమ పన్నాగం మొదలు పెట్టారు. అధికారులను గుప్పిట్లో పెట్టుకొని ఇప్పటికే పనులు మొదలై, దాదాపు పూర్తి దశకు చేరుకున్న రోహౌజ్‌లును పూర్తి చేసే పనిలో పడ్డారు. అందుకు జిహెచ్ఎంసి అదికారుల పూర్తిగా సహకరిస్తున్నారన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఒక రకంగా చెప్పాలంటే జిహెచ్ఎంసి అధికారులే దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని తెలుస్తోంది. అందుకు అదికారులకు పెద్ద మొత్తంలోనే ముడుపులు ముట్టినట్లు సమాచారం అందుతోంది. పూర్తి కావాల్సిన ఒక్కొ రోహౌజ్‌కు లక్షల్లో వసూలు చేసి, భరోసా కల్పించినట్లు తెలుస్తోంది. దాంతో గత పది రోజులుగా రాత్రింబవళ్లు పనులు జరుగుతున్నాయి. చకచకా నిర్మాణాలు పూర్తి కావొస్తున్నాయి. గతంలో కూల్చివేతలు జరిగిన రో హౌజ్‌ల మరమ్మతులు దాదాపు పూర్తి చేస్తున్నారు. ఈ విషయంపై వివరాలు అందించేందుకు మాత్రం అదికారులు ముందుకు రావడం లేదు.

**అసలు కార్మికులకు కేటాయించిన ఈ చిత్ర పురిలో కేవలం అప్పార్టుమెంట్ల నిర్మాణం మాత్రమే జరగాలి.**

కార్మికులలోనే కలిసి వుండాలనుకునే పెద్దలకైనా సరే అప్పార్టుమెంటులోనే ఫ్లాట్ ఇవ్వాలి. అందులోనే కొనుగోలు చేసుకోవాలి. అంతే తప్ప ప్రత్యేకంగా ఎవరికీ విల్లాల మించిన రోహౌజ్‌ల నిర్మాణం అన్నది చేపట్టేందుకు వీలు లేదు. అందుకే ఆ నిర్మాణాలన్నీ ప్రభుత్వాదేశాలకు వ్యతిరేకమని కూల్చివేతలు మొదలు పెట్టారు. ఇంతలో ఎన్నికల సమయం రావడంతో కూల్చివేతలు ఆపారు. దాన్ని కూడా కొంత మంది సినీ గద్దలు అనుకూలంగా మార్చుకొని రోహౌజ్‌లు నిర్మాణం చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల సమయంలో తమకు అన్యాయం జరుగుతున్న సంగతిని కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కార్మికులకు భూమి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దాంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఎన్నికల ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చిత్ర పురి కార్మికుల సమస్యను చేర్చారు. తప్పకుండా వారికి న్యాయం చేస్తామని మాటిచ్చారు. అయితే ఎనమిది నెలలైనా చిత్రపురి విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. దాంతో చిత్రపురి గద్దలు మళ్లీ రోహౌజ్‌ల నిర్మాణం యదేచ్ఛగా సాగిస్తున్నారు. ఇటీవల తెలంగాణలో ముఖ్యంగా జిహెచ్ఎంసి పరిధిలోని అనేక ప్రాంతాలలో అక్రమనిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ప్రజలు కొనుగోలు చేసుకొని నిర్మాణాలు చేసుకొని, ఏళ్ల తరబడి నివాసం వుంటున్న ఇండ్లను ఇప్పుడు అక్రమ నిర్మాణాలని కూల్చివేస్తున్నారు. కాని కళ్లముందు అక్రమ నిర్మాణాలు చిత్ర పురిలో కడుతుంటే దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారు. ఇదెక్కడి విడ్డూరమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇదేం పక్ష పాత దోరణి అని నిలదీస్తున్నారు. పేదలు చిన్న గుడెసె కట్టుకుంటే కూల్చేస్తారు. కాని పెద్దలు అక్రమంగా నిర్మాణాలు సాగిస్తున్నా, ఎందుకు అధికారులు సహకరిస్తున్నారన్నదానిపై ఇటీవల ఒక పెద్ద వార్త సంచలనంగా మారింది.

**రాష్ట్ర ప్రభుత్వంలో కీలకభూమిక పోషిస్తున్న సంబంధిత మంత్రి నాకు రెండు రోహౌజ్‌లు కావాలని అన్నట్లు పెద్దఎత్తున వార్తలు చక్కర్లు కొడుతున్న సంగతి తెలిసిందే.**

అయితే అది నిజమా? కాదా? అన్నది అటు చిత్ర పురి పెద్దలు చెప్పలేరు. సంబంధిత మంత్రి అబద్దమని ఖండించింది లేదు. కార్మికులకు న్యాయం చేయాల్సిన స్థానంలో వున్న వాళ్లే నాకు రెండు రోహౌజ్‌లు కావాలని అంటే బాధితులకు న్యాయం జరుగుతుందా? జిహెచ్ఎంసి పరిధిలో ఏ ఎన్నికలైనా సరే కనీసం 37శాతం కూడా పోలింగ్ నమోదు కావడం లేదు. అంటే నగరంలో పెద్దలు ఎవరూ పోలింగ్ కేంద్రానికి రారు. ఓటు వేయరు. కాని పేదలే పార్టీలకు ఓట్లేస్తాయి. గెలిపిస్తాయి. మరి అలా గెలిచిన పార్టీలు పేదలకు న్యాయం చేయాల్సిపోయి, పెద్దలకు కొమ్ము కాస్తుంటారు. ఇదే ఎప్పుడూ జరుగుతోంది. ఇప్పుడు అదే జరిగింది. పాలకపక్షం పంచన సినీ పెద్దలు చేరి కార్మికులకు అన్యాయం ఎప్పుడూ చేస్తూనే వున్నారు. ఇప్పుడైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశించిన కార్మికులకు ఓ మంత్రే నాకు రెండు హౌజ్‌లు కావాలన్నాడంటే ఇక కార్మికులకు న్యాయం జరుగుతుందా? సినీ పెద్దలెవరైనా సరే వారి సంపాదనతో నగరంలో ఎక్కడైనా సులువుగా స్థలాలు కొనుగోలు చేసుకునేంత స్థోమత వుంది. కాని అతి చౌకగా వచ్చే చిత్రపురిని ఎందుకు వదిలేయాలని కాజేశారు. కార్మికులకే చోటు దక్కకుండా చేశారు. ఇక మంత్రి స్థాయిలో వున్న నాయకుడు ఎక్కడంటే అక్కడ స్థలాలు కొనుక్కునే శక్తి వున్నవారు. వాళ్లు కూడ మాకు చిత్రపురిలో రోహౌజ్‌లు కావలనుకోవడం వెనుక మతలబు ఏమిటో ప్రత్యేకంగాచెప్పాల్సిన పనిలేదు. అందువల్ల కార్మికులకు న్యాయం జరిగే అడుగులు పడితే, సదరు మంత్రి మీద వచ్చిన వార్తలు అవాస్తమని తెలుతుంది. లేకుంటే అదే నిజమని నమ్మే అవకాశం వుంది. ప్రభుత్వమే స్పందించాలి. రోహౌజ్‌లకు కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. మొత్తం మీద కార్మికులను న్యాయం జరగాలి.

- కార్మికులకు న్యాయం చేస్తామన్నది కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో అంశం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఇచ్చిన వాగ్దానం.
- ఓట్లు వేసి గెలిపించేది పేదలు.
- పాలకుల పంచన చేరి లబ్ధి పొందేది పెద్దలు
- ఎప్పుడైనా,ఎక్కడైనా పేదలే సమిదలు.
- జీవితాంతం పేదలకే కష్టాలు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999